పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల | | నెల్లూరు




# పొన్నూరులో
# రేషన్ పరేషాన్




**బ్యూరో పెన్ పవర్ ఆగస్టు 17**

పొన్నూరు పట్టణంలో రేషన్ సరఫరా చేసే వాహనదారులు బియ్యం ఇవ్వటం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ముందు వేలిముద్ర వేయండి తర్వాత చూద్దాం అని వెళ్ళిపోతున్నారు. గత రెండు నెలల నుంచి ఇదేవిధంగా రేషన్ ఇవ్వకుండా వేలిముద్ర వేయించుకొని వెళుతున్నట్టు స్థానికులు చెప్పారు. ముఖ్యంగా ఐదో వార్డులో ఈ తంతు కొనసాగుతున్నట్టు సమాచారం. బండితో బాటు డీలర్ వచ్చి వేలిముద్రలు వేసుకుంటున్నారు. బియ్యం అడిగితే తర్వాత చూద్దాం అంటున్నారని వెల్లడించారు ప్రభుత్వం ద్వారా అందించాల్సిన బియ్యం ఇవ్వకుండా ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంట్లో బియ్యం లేక బయట మార్కెట్లో అధిక ధరలు పెట్టి బియ్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని లబోదిబో అంటున్నారు. ఈ విషయంపై అధికారులు దృష్టి సారించి విచారణ చేసి నిజాలు నెగ్గు తేల్చాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. కేవలం గోధుమపిండి మాత్రమే ఉంది కావాలంటే ఇస్తాను అనటం విడ్డూరంగా ఉందన్నారు. గోధుమపిండి సైతం అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ మరీ తీసికట్టుగా మారిందని తెలిపారు. ఇచ్చే అరకొర బియ్యం కూడా ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు వాపోయారు. మరికొన్ని ప్రాంతాల్లో బియ్యం బదులు డబ్బులు ఇస్తున్నట్లు ఆరోపణలు వెల్లి వెతుతున్నాయి.

# వర్షాకాలమా.. వేసవి కాలమా..?

## వర్షాకాలంలోనూ మండుతున్న ఎండలు -వర్షాకాలమా.. గ్రీష్మ తాపమా?



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 17**

వేసవికాలం ముగిసి వర్షాకాలం మొదలైన ఎండలు మాత్రం వేసవి కాలాన్ని మైమరిపిస్తున్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా ఉక్కపోతతో ప్రజలు విలవిలలాడిపోతున్నారు. పగటిపూట భానుడి భగభగలు రాత్రిపూట ఉక్క పూతతో ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏడాది ఆగస్టులో వర్షాలు పడుతూ వాతావరణం చల్లగా ఉండేది. కానీ ఈ ఏడాది అందుకు భిన్నంగా పగటి పూట ఎండలతో రాత్రిపూట ఉక్కపోతతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. చైత్ర, వైశాఖమాసాలు వసంత రుతువు.. చెట్లు చిగుర్చును.. జ్యేష్ట ఆషాఢ మాసాలు గ్రీష్మ రుతువు.. ఎండలు మెండుగా కాయును.. శ్రావణ, భాద్రపద మాసాలు వర్షరుతువు.. వర్షాలు విశేషంగా కురుయును.. అని చిన్నప్పుడు పాఠాల్లో చదువుకున్నాం. కానీ ప్రస్తుతం కార్తెలు మారుతున్నాయి. రుతుపవనాలు తొంగి చూస్తున్నాయే తప్ప వర్షాకాలంలో సరైన వర్షాలు లేకపోవడంతో ప్రజలు గ్రీష్మతాపాన్ని చవిచూస్తున్నారు. ప్రస్తుత వాతావరణం రోహిణీకార్తెను తలపిస్తోందని ప్రజలు అల్లాడిపోతున్నారు. పగలు అధిక ఉష్ణోగ్రతలతోపాటు విపరీతమైన ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు. పగలు సంభవించిన ఉష్ణోగ్రతలవల్ల రాత్రి సమయంలో కూడా ఉష్ణోగ్రతలు కూడా కొనసాగడం, భవనాలు, గదులు, మంచాలపై ఉండే పరుపులు వేడెక్కిపోవడంతో నిద్ర సరిగా పట్టడంలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం ఆశ్లేషకార్తె ముగిసి మఖ కార్తె నడుస్తోందని వర్షాలు కురవాల్సిన సమయంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంవల్ల ప్రజలు పగటిపూట ఉక్కపోత, రాత్రిపూట నిద్రలేమితో సతమతమవుతున్నారు. మరోపక్క తాము సాగుచేస్తున్న పంటలకు నీటి సదుపాయం కల్పిస్తున్నప్పటికీ ప్రకృతి పరంగా వర్షాలు కురవాలని రైతులు పేర్కొంటున్నారు.

**గ్లోబల్ వార్మింగ్ వల్లే ఇన్ని కష్టాలు...:** ప్రకృతి సమతుల్యానికి మానవుడు చేస్తున్న తప్పిదాలవల్లే గ్లోబల్ వార్మింగ్ రోజురోజుకు పెరిగిపోతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకు పెరిగిపోతుండడం, చెట్లు విపరీతంగా కొట్టేస్తుండడం తదితర కారణాలవల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినడంవల్ల వర్షాలు కురవడంలేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# బి జె పి నాయకుల పై దాడి

### శుక్రవారంనాడే వైసీపీ వీడి
### బిజెపి తీర్థం పుచ్చుకున్నారు
### బిజెపి లో చేరిన రోజే దాడి
### దాడి కి గల కారణాలు తెలియాల్సి ఉంది





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 17**

గిద్దలూరు పట్టణం లోని రైల్వేస్టేషన్ సమీపంలో గురువారం రాత్రి బిజెపి నాయకుల పై గుర్తుతెలియని వ్యక్తులు దాడిచేసిన సంఘటన చోటుచేసుకుంది. గిద్దలూరు నగరపంచాయతీ కో ఆప్షన్ సభ్యులు మస్తాన్ వలి 'కంచిపల్లి పంచాయతీ రాజుపేటకు చెందిన రేషన్ షాప్ డీలర్ పీరయ్య' గిద్దలూరు హీరో షోరూం యజమాని లపై గుర్తు తెలీని వ్యక్తులు దాడి చేశారు ఈ మువురు వైఎస్సార్సీపీ లో క్రియాశీలకంగా ఉన్నారు అయితే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘోరపరాజయం చెందడంతో వీరు ఇతర పార్టీల వైపు చూసారు కానీ తెలుగుదేశం' జనసేన పార్టీల్లో స్థానం దొరక్క పోవటంతో కొంతకాలంగా వేచి చూసారు వారికి బిజెపి పార్టీ ప్రత్యామ్నాయం గా కని పించి ఆపార్టీ స్థానిక నాయకులతో మాట్లాడి ఆ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి గురు వారం నాడు ముహూర్తం కుదరటంతో స్థానిక బిజెపి నాయకులతో కలిసి విజయవాడ వెళ్లి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో బిజెపి కండువా కప్పుకొని తీర్థం పుచ్చుకున్నారు అనంతరం మస్తంవలి 'పీరయ్య' రాజశేఖర్ లు రైల్లో బయలుదేరి గిద్దలూరు చేరుకున్నారు ఆసమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వారిపై దాడి చేశారు దాడిలో గాయపడినవారిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు గిద్దలూరు పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు దాడికి గల కారణాలు తెలియాల్సిఉంది.

### నాటు సారా తయారీలో
# ఫారెస్టు ఉద్యోగి..!!

**తీగలాగితే డొంకకదిలింది**

**నాటుసారా కలిగి ఉన్న వ్యక్తిని పట్టుకుంటే ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ పేరు !!**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 17**

గౌరవ ప్రదమైన ఉద్యోగం నిర్వహిస్తూ ఆపోస్టుకు వన్నె తేవాల్సి ఉద్యోగి స్మగ్లర్ల తో చేతులు కలిపి అక్రమార్జన కు పాల్పడి డిపార్ట్మెంట్ కె చెడ్డపేరు తెచ్చిన ఫారెస్టు ఉద్యోగి గిద్దలూరు నియోజకవర్గ రాచర్ల మండల ఫారెస్ట్ అధికారి కి వచ్చే జీతాలు సరిపోక వచ్చే నెలసరి రోజువారీ మాములు సరిపోక అక్రమ వ్యాపారానికి తెర లేపి అక్రమార్జనకుపాల్ప డుతున విషయం వెలుగులోకి వచ్చింది. ఈపారెస్టు ఉద్యోగి నాటుసారా తయారీ ' అక్రమ రవాణా స్మగ్లర్లతో చేతులు కలిపి వారికి అండదండగా ఉండి నాటుసారా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా నడుపుతున్నారని వెలుగులోకి వచ్చింది. గిద్దలూరు మండలం నలమల్ల అటవీ గ్రామమైన దిగువమెట్ట కు చెందిన చల్లా హరికృష్ణ అనే వ్యక్తి నాటుసారా అక్రమంగా తరలిస్తుండగా సమాచారం మేరకు పోలీసులు అదుపు లోకి తీసుకొన్నారు పోలీసులు హరికృష్ణ ను విచారించగా ఈవ్యాపారంలో అటవీ శాఖ లో సెక్షన్ ఆఫీసర్ షైక్ జమల్ పాత్ర కీలకంగా ఉన్నట్లు హరికృష్ణ తేల్చి పోలీసులకు వివరించాడు దీంతో చల్లా హరికృష్ణ, షేక్ జమాల్ ఇద్దరి పై పలు సెక్షన్లలో కేసు నమోదు చేశారు. జమాల్ రాచర్ల ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా పని చేస్తున్నడు. వీరిని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు అర్బన్ సిఐ సురేష్ తెలిపారు.

# వ్యవస్థలను నిర్వీర్యం చేయటం అభివృద్ధికి ఆటంకమే

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ ఆగస్టు 17**

అధికారులను భయభ్రాంతులను గురి చేస్తూ మార్కాపురంలో మీటింగులు పెడుతూ చిరుద్యోగులపై ప్రతాపం చూపడం వ్యవస్థలను నిర్వీర్యం చేయటం అభివృద్ధికి ఆటంకమే అని, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో శనివారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన రెండు నెలలుగా నియోజకవర్గంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. వైయస్ఆర్సీపీ కార్యకర్తలపై దాడులు చేయడం తిరిగి వారి పైననే రౌడీషీట్లు ఓపెన్ చేయడం ఈ నియోజకవర్గంలోని కనిపిస్తుందన్నారు. ఎవరైనా నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని అలా కాక ప్రతి పనిలో ఆర్థిక మూలాలు వెతుకుతూ నియోజకవర్గం ను భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న పర్మినెంట్ ఉద్యోగులైన క్షేత్ర సహాయకులు, డీలర్లు చివరకు దళితులైన పాఠశాలలో వంటలు చేసుకునే వారిపై సైతం తెదేపా నాయకులు తమ ప్రతాపం చూపుతున్నారన్నారు. గత కొద్ది రోజుల క్రితం దోర్నాల హైవే పనులను వారం రోజులు పాటు నిలిపివేసి తిరిగి పనులను ప్రారంభించడానికి దోర్నాల లాడ్జిలో సమావేశం ఎవరు నిర్వహించారని, నియోజకవర్గ ప్రజలందరికీ విధితమే అన్నారు.తాను బాధ్యతలు నిర్వహించిన ఆరు నెలల కాలంలో సుమారు 48 బోర్లను ఏర్పాటు చేసానని, నియోజకవర్గ సౌలభ్యం కోసం నీటి ఎద్దడి అధికంగా ఉన్న 110చోట్ల ప్రతిపాదన పంపితే దానిని అడ్డుకున్న ఘనత వారికి మాత్రమే దక్కిందన్నారు. ఎవరైనా నియోజవర్గ అభివృద్ధికి పాటుపడితే తాము సహకరిస్తానని అలా కాక ప్రతి పనులను అడ్డుకుంటే పరిస్థితులలో నియోజకవర్గ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. నియోజకవర్గంలో గతంలో ట్యాంకర్ల బిల్లు లు పెండింగ్ లో ఉన్నాయని గతంలో ఉన్న తోలకం దారులను కాదని నూతన వ్యక్తులకు లెటర్లు ఇవ్వడం రికార్డు పరంగా గతంలో ఉన్న వారు ఉంటే నూతనంగా వారికి ఇవ్వడం సమంజసమా అంటూ ఆయన ప్రశ్నించారు. పుల్లలచెరువు మండలంలోని ముటుకుల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ మెయింటినెన్స్ దర్శి ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఎలా ఇస్తారని, ఆ కిటుకేదో నియోజకవర్గ ప్రజలకు తెలియజేయాలన్నారు. రీటెండర్లకు పిలవకుండా ఆర్థికంగా లాభపేక్షతో అటువంటి వారికి పనులు అప్పగిస్తే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యపడుతుందా అని ఆయన అన్నారు. గత కొద్ది రోజుల క్రితం జరిగిన పాఠశాలల చైర్మన్ ఎంపికను 28 చోట్ల నిలిపివేసి ఉన్నారని అందుకు కారణం ఇక్కడ వైసిపి బలం అధికంగా ఉండటమే కారణం అన్నారు. నేడు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడి పోలీసులను బదిలీ చేయటం నియోజకవర్గంలో రాజకీయం పరాకాష్టకు చేరిందన్నారు. నియోజకవర్గంలో రాజకీయం ఎలా ఉందంటే అధికారులను ఇబ్బందులకు గురి చేస్తూ ఆయన తన సొంత కార్యాలయంలో మీటింగులు పెడుతూ అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. అధికారుల సైతం ప్రోటోకాల్ ను మరువద్దని నాయకులు వస్తుంటారు పోతుంటారు, భవిష్యత్తులో నాయకులు చేసే పొరపాట్ల వలన ఇబ్బందులు పడేది అధికారులు మాత్రమే అని సున్నితంగా హెచ్చరించారు.అధికారుల సైతం ఎవరికీ భయపడవలసిన అవసరం లేదని ప్రోటోకాల్ ప్రకారం బాధ్యతలు నిర్వహించాలని ప్రజలకు జవాబుదారీగా ఉండాలని కోరారు.ముఖ్యంగా పంచాయతీ నిధులు మంజూరు అయితే లెక్కలు కట్టే మరి ఎవరికి వారు డ్రా చేసుకుంటున్నారని అన్నారు. మేజర్ పంచాయతీలకు అందవలసిన స్థానికంగా ఉన్న కొన్ని ప్రాంతాల నాయకులు తమకు అనుకూలంగా ఏర్పాటు చేసుకుంటున్నారు అంటే నియోజకవర్గ అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని తెలియజేశారు. నియోజకవర్గంలోని టిడిపి సర్పంచులకు నేరుగా నిధులు మంజూరు చేసి వైసిపి సర్పంచులు ఉన్నచోట నీకింత నాకింత అన్న రీతిలో పంపకాలు చేసుకున్నారని ,అవి ఖర్చు పెట్టడానికా లేక నాయకుల జేబుల లోక అంటూ ప్రశ్నించారు. కొద్దిరోజుల క్రితం గిరిజన తప్పులు జరిగితే అధికారులను మందలించవలసింది పోయి పార్టీని విమర్శించిన సమయంలోనే వారి నైజం తెలిసిందన్నారు. నియోజవర్గంలో సమస్యలు అధికంగా ఉన్నాయని విడుదలైన నిధుల మంజూరులో ఆర్థిక లాభపేక్షతో కాకుండా , నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చుపెడితే తాము సైతం సహకరిస్తామని అలా కాక దుర్వినియోగం చేస్తే ప్రశ్నించడానికి వెనుకాడబామని హెచ్చరించారు.తాను క్రింది స్థాయి నుండి వచ్చిన వాడినని ఏ ఒక్కరి వద్ద రూపాయి తీసుకోకుండా నిలబడి గెలిచి శాసనసభ్యులుగా ఎన్నికయ్యానని, ప్రోటోకాల్ తనకేమీ పెద్ద విషయం కాదు అన్నారు.నిజాన్ని నిర్భయంగా మాట్లాడే సత్తా ఉండబట్టే శాసనసభ్యునిగా ఎన్నికయ్యానని ఎవరినైనా ప్రశ్నించడానికి తాను ఎప్పుడు ప్రజల కోసం ముందుంటానని ఆయన అన్నారు. తనకు ఎవరు కలెక్షన్ ఏజెంట్లు లేరని న్యాయబద్ధంగానే నిలబడతానని తెలియజేస్తూ అధికారులు కూడా నైతిక విలువలతో ప్రజలకు జవాబుదారీగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ వారికి ఎటువంటి సమస్య వచ్చిన తాను ముందుంటానని అన్నారు. ఎవరికి భయపడకుండా వారి బాధ్యతలు నిర్వహించాలని ఆయన కోరారు.

## కలకత్తా జూనియర్ డాక్టర్ మౌనిత హత్యకు నిరసనగా

# పొదిలిలో కదం తొక్కిన డాక్టర్లు, స్వచ్ఛంద సంస్థలు










**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 17**

కలకత్తాలో జూనియర్ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మౌనిత ను అతి కిరాతకంగా మానభంగం చేసి హత్య చేసిన సంఘటనకు నిరసనగా శనివారం నాడు పొదిలి పట్టణంలో డాక్టర్లు, స్వచ్ఛంద సంస్థలు కదం తొక్కాయి డాక్టర్ మౌనిత హత్యను ఖండిస్తూ పొదిలిలో భారీగా శాంతి ర్యాలీ నిర్వహించారు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నుండి ప్రారంభమైన శాంతి ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా సాగింది డాక్టర్ మౌనిత హత్యకు కారకులైన వారిని ప్రభుత్వం పట్టుకొని కఠినంగా శిక్షించాలని, వైద్యుల భద్రత కోసం చట్టాలలో మార్పులు తీసుకుని రావాలని డాక్టర్లు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు నినదించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులతో పాటు, ఆర్.ఎం.పి, పి ఎం పి వైద్యులు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, వైద్య సిబ్బంది, మేధావులు, ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే పొదిలిలో డయల్ యువర్ డిఎం కార్యక్రమం

**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 17**



పొదిలిలో ఆదివారం నాడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పొదిలి ఆర్టీసీ డిపో మేనేజర్ జే సుందర రావు చెప్పారు ఈ కార్యక్రమాన్ని ఉదయం 11 గంటలకు నుండి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు తమ డిపో పరిధిలోని పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి, దర్శి, కురిచేడు, దొనకొండ మండలాలకు చెందిన ప్రయాణికులు, ప్రజలు రవాణా పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ, వాటిని తమ దృష్టికి తీసుకుని రావాలని డిపో మేనేజర్ సుందర రావు కోరారు అలాగే సమస్త అభివృద్ధి కోసం అవసరమైన సలహాలు సూచనలను కూడా ప్రయాణికులు, ప్రజలు అందజేయాలన్నారు ఈ కార్యక్రమం ద్వారా తమతో సంప్రదించాలనుకునేవారు 99 59 22 57 00 నెంబర్ కు ఫోన్ చేసి మాట్లాడవచ్చని డిపో మేనేజర్ సుందర రావు సూచించారు.

## ఆర్డీఓను సత్కరించిన సక్షం ప్రతినిధులు



**కావలి పెన్ పవర్ ఆగస్టు 17:**

రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పి నారాయణ నుండి స్వాతంత్ర్య దినోత్సవ పురస్కారాన్ని పొందిన కావలి ఆర్డీఓ వి కె శీనానాయక్ ను శుక్రవారం సక్షం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈరోజు సందర్భంగా సక్షం జాతీయ స్థాయిలో దివ్యంగుల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శీనానాయక్ కావలి పట్టణంలో ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వపరంగా లభించే పధకాల వివరాలు తెలిపి వాటిని అందుబాటులోకి వచ్చేందుకు సహకరించమని కోరారు. ఈ కార్యక్రమంలో సక్షం రాష్ట్ర సంఘటనా కార్యదర్శి కృష్ణ మోహన్, సక్షం జిల్లా అధ్యక్షులు రంగయ్య, ఉపాధ్యక్షులు డాక్టర్ కె మాధవరెడ్డి, సభ్యులు జి తిరుపతి స్వామి, మంగళగిరి వేణుగోపాలరావు, రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, బి యస్ ప్రసాద్ పాల్గొన్నారు.

## పొదిలిలో వాక్స్ బోర్డు ఆస్తులను కాపాడండి సారూ!



**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 17**

పొదిలిలోని ముస్లిం ఆస్తులను పరిరక్షించాలని, అందుకోసం అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని పొదిలి పట్టణ శాఖ తెలుగుదేశం అధ్యక్షులు ముల్లా కుద్దూస్ అధికారులను కోరారు శనివారం నాడు పొదిలిలో నీ వాక్స్ బోర్డు స్థలాల్లో ఎటువంటి వేలం లేకుండా, కమిటీ పేరుతో తమకు అనుకూలమైన వారికి కట్టబెడుతూ, వాటిలో శాశ్వత కట్టడాలకు ప్రోత్సహిస్తున్నారని కుద్దూస్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు పొదిలిలోని వాక్ బోర్డ్ పరిధిలోని ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నాయని కుద్దూస్ తెలిపారు అలాగే జిల్లా వాక్స్ బోర్డు ఇన్స్పెక్టర్, మండల తహసిల్దారులకు ఆయన చిన్న బస్టాండ్ సెంటర్ లోని కాటా బ్రిడ్జి, వ్యాపార కాంప్లెక్స్, మసీదు చుట్టుపక్కల వ్యాపార సముదాయాలను, అలాగే చావిడి దగ్గర నిర్మించిన శాశ్వత గృహాలను కుద్దూస్ అధికారులకు చూపించారు స్పందించిన జిల్లా వాక్ బోర్డ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ శాశ్వత కట్టడాలు కూడా అన్యాక్రాంతం కిందకే వస్తాయని సమాధానం ఇచ్చారు ఈ విషయంపై అవసరమైన చర్యలు తీసుకుంటామని, పొదిలిలోని వాక్ బోర్డు స్థలాలను పరిరక్షించే విధంగా కట్టి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు అలాగే పొదిలిలోనే వాక్ బోర్డు ఆస్తుల వేల విషయంలో కూడా పారదర్శకత పాటిస్తామని ఆ సంస్థ ఇన్స్పెక్టర్ హామీ ఇచ్చారు.

## డాక్టర్ మౌనిత హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలి




**బెల్లంకొండ, పెన్ పవర్ ఆగస్టు 17**

కలకత్తాలో జూనియర్ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మౌనిత ను అతి కిరాతకంగా మానభంగం చేసి హత్య చేసిన సంఘటనకు నిరసనగా శనివారం నాడు చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కె వి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు డాక్టర్ మౌనిత హత్యను ఖండిస్తూ శాంతి ర్యాలీ నిర్వహించారు గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాల నుండి ప్రారంభమైన శాంతి ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగింది డాక్టర్ మౌనిత హత్యకు కారకులైన వారిని ప్రభుత్వం పట్టుకొని కఠినంగా శిక్షించాలని, వైద్యుల భద్రత కోసం చట్టాలలో మార్పులు తీసుకుని రావాలని డాక్టర్లు, నిర్వాహకులు నినదించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తట్టవర్తిరమేష్‌ని సన్మానించిన జనసేన నాయకులు



**కావలి పెన్ పవర్ ఆగస్టు 17**

కావలి పట్టణంలో ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగానేడు తేదీన ప్రమాణ స్వీకారం చేయబోతున్న రమేష్ ను జనసేన నాయకులైన అలా శ్రీనాథ్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు శుక్రవారం తట్టవర్తి రమేష్ కార్యాలయానికి వెళ్లి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై స్పందించిన ప్రతి ఉద్యోగికి ధన్యవాదాలు తెలిపిన డాక్టర్: రోహిత్



**కావలి పెన్ పవర్ ఆగస్టు 17**

కోల్కొత్తలోని ట్రైన్ ఈ డాక్టర్ హత్యాచార ఘటనపై నిరసన తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ జేఏసీ ప్రెసిడెంట్ డాక్టర్ కర్ణాటక రోహిత్ పిలుపునిచ్చారు. అనంతరం ఈ పిలుపుకు స్పందించిన రాష్ట్రంలోనే ప్రతి ఒక్క వైద్య విధాన పరిషత్ వైద్యశాలలో ప్రస్తుతం డిస్ట్రిక్ట్ వైద్యశాల ఏరియా వైద్యశాల మరియు కమిటీ హెల్త్ సెంటర్లో ఉద్యోగులుగా పనిచేస్తున్న డాక్టర్స్, వర్సెస్ పారామెడికల్ సిబ్బంది, ప్రతి ఒక్కరూ చరిత్రలో ఎన్నడూ కానీ విని ఎరుగని రీతిలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 13 వేల మంది సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. పైశాచికంగా హత్యాచారం చేసి హత్య చేసిన మృగాలను కఠినంగా శిక్షించాలని అలాగే మహిళా ఉద్యోగులక హత్యాచారం చేసి హత్య చేసిన మృగాలను కఠినంగా శిక్షించాలని అలాగే మహిళా ఉద్యోగుల రక్షణకు ప్రత్యేక చట్టబద్రత కల్పించాలని ర్యాలీ నిర్వహించారు. అత్యాచార చేసి క్రూరంగా హత్య చేసిన ఈ మృగాలను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. మరల ఇటువంటి హత్య అత్యాచారాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు ఏర్పాట్లు తీసుకొని ప్రతి మహిళకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని తెలిపారు. తమ పిలుపుని అందుకొని ర్యాలీని నిర్వహించిన ప్రతి ఒక్క ఉద్యోగికి పేరు,పేరునా మనస్ఫూర్తిగా చేసి ప్రెసిడెంట్ డాక్టర్ కర్నాటి రోహిత్ ధన్యవాదాలు తెలిపారు.

## వైద్యురాలు మౌనిత హత్యకు నిరసనగా భారి ర్యాలీ

### ప్రభుత్వ వైద్యులు సిబ్బంది




**పెన్ పవర్, కంభం ఆగస్టు 17:**

దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించిన వైద్యురాలు మౌనవిత హత్యకు నిరసనగా కంభం ప్రభుత్వ వైద్యులు సిబ్బంది ఆద్వర్యంలో భారి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ వైద్య శాలనుంచి బయలుదేరి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, చట్టాలలో మార్పు తీసుకరావలని పలువురు కొరారు. ఈ కార్యక్రమంలోవైద్యులు డాక్టర్లు శిరీష ప్రియదర్శిని ప్రజ్ఞా దీపిక పని కిషోర్ శేఖర్ నాయక్ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విఆర్వోగా వై పి రంగయ్య మంత్రి చేతులమీదుగా అవార్డు

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 17**

గిద్దలూరు విఆర్వో వై పి రంగయ్య ఉత్తమ సేవలను గుర్తించి ఉత్తమ విఆర్వో అవార్డుకు ఎంపికచేసి గురువారం నాడు ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు కలెక్టర్ తమీమ్ అన్సారీయా చేతుల మీదుగా అవార్డును ప్రశంషా పత్రం బహుకరించారు అవార్డును అందుకున్న వై పి రంగయ్య ను పలువురు అధికారులు అభినందించారు ప్రభుత్వం నుంచి అవార్డు అందుకోవడం సంతోషంగా ఉన్నా మరో ప్రక్క భాద్యతలు మరింత పెరిగాయని రంగయ్య పేర్కొన్నారు.




## జనసేన ఆత్మీయుల సమక్షంలో వాసు పుట్టినరోజు వేడుకలు

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 17:**

రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి అమ్మిశెట్టి వాసు పుట్టినరోజు వేడుకలు జిల్లా పార్టీ కార్యదర్శి సోమరౌతు అనురాధ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని వాసుకు శుభాకాంక్షలు తెలిపారు.అనురాధ ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న వాసు మునుముందు అనేక పుట్టినరోజు వేడుకలు జరుపుకొని పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తూ పేద ప్రజల పురోభివృద్ధికి పాటుపడుతూ, స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు కృషి చేయాలని అనురాధ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చుండూరు మండల పార్టీ అధ్యక్షులు అమ్మిశెట్టి శ్రీరామమూర్తి,ఇక్కుర్తి శ్రీనివాస్,సోమరౌతు బ్రహ్మం,తాడికొండ కోటేశ్వరరావు, తాడికొండ మందయ్య, బొల్లిముంత అమ్మయ్య,పోలకంశ్రీ రామ్,సోషల్ మీడియా యూత్ నాయకులు పథకం శ్రీరామ్,నియోజకవర్గ స్థాయిలో నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అన్నా క్యాంటీన్‌కు విరాళం

### ఎమ్మెల్యే ముత్తుములకు అందించిన కండక్టర్ శంకర్ నాయుడు

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 17**

రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేదల ఆకలి తీర్చాలని ఈ నెల 15న అన్న క్యాంటీన్ లను ఏర్పాటు చేశారు ఇందులోభాగంగా గిద్దలూరు పట్టణంలో ఆగస్టు 31న ప్రారంభించబోయే అన్న క్యాంటీన్ కు రాచర్ల మండలానికి చెందిన సామాజిక కార్యకర్త శంకర్ నాయుడు శనివారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి 20వేల రూపాయలు తెలుగుదేశం కార్యాలయంలో అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే కార్యక్రమానికి 20వేల రూపాయలు విరాళం అందించి ఆ పుణ్య కార్యక్రమంలో భాగస్వామ్యం కావటం గొప్ప విషయమని శంకర్ నాయుడు ని అభినందించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు అమ్మ ఆశ్రమం నిర్వాహకురాలు తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు బహుమతి ప్రధానం

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు17**



భారత స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అద్దేపల్లి లోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ,సిఐటియు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను భట్టిప్రోలు ఎంఈఓ నీలం దేవరాజు శనివారం అందించి అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రోద్యమం పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలి బ్రిటిష్ వారి నుండి దేశానికి స్వాతంత్రం సాధించడానికి ఎంతోమంది యువకులు విద్యార్థులు పోరాడారని ప్రాణాలను కూడా త్యాగం చేశారు. అటువంటి వారిని మనం ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకోవాలని వారి జీవిత చరిత్రను కూడా చదవాలని కోరారు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచిపోయిన దేశంలో ఇంకా అసమానతలు ఉన్నాయని,దానిని రూపుమాపాలంటే ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి జ్ఞానం చదువు ద్వారా మాత్రమే అందుతుందని పిల్లలందరూ ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను నేర్చుకోవడం ఇతర పెద్దలు చెప్పిన అంశాలను వినడం ద్వారా నేర్చుకోవడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపును పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు పి మనోజ్ కుమార్, స్కూల్ హెచ్ఎం ప్రశాంతి,తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ మాధురి, వైస్ చైర్మన్ అమ్రేష్ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లతో పేదలకు పట్టణంలో దొరుకుతుంది



పొన్నూరు పెన్ పవర్ ఆగస్టు 16

పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశామని పొన్నూరూ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పొన్నూరు అన్నా క్యాంటీన్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్న క్యాంటీన్ల ప్రారంభంతో పేద ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నాం. 2014-19 లో టిడిపి ప్రభుత్వ పాలనలో తక్కువ ధరకే నాణ్యమైన అల్పహారాన్ని భోజనాన్ని పేదలకు అందించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా అనేక నిర్ణయాలు తీసుకున్నాం అని చెప్పారు. పెన్షన్ లబ్ధిదారులకు మేలు జరిగే విధంగా పెన్షన్లు పెంచటం జరిగింది. నిరుపేదలు, శ్రామికుల కోసం అన్న ఎన్టీఆర్ స్ఫూర్తిగా అన్న క్యాంటీన్లు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాం. అన్న క్యాంటీన్ల నిర్వహణకు దాతలు విరాళాలు ఇవ్వవచ్చు. పేదల జీవితాల్లో వెలుగులు నింపటానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నది. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమ పాలన అందించడానికి కట్టుబడి ఉన్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మున్సిపాలిటీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్ ఘటనపై పొన్నూరులో వైద్యులు నిరసన ర్యాలీ



పొన్నూరు పెన్ పవర్ ఆగస్టు 17

పశ్చిమబెంగాల్ లోని ఆర్ జి కార్ వైద్య కళాశాలలో రెసిడెంట్ వైద్యురాలిపై అత్యాచార ఘటనకు నిరసనగా ఐఎంఏ పిలుపుమేరకు శనివారం పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వైద్యశాలల డాక్టర్లు, సిబ్బంది నిరసన ర్యాలీ ప్రదర్శించారు. ప్రభుత్వ వైద్యశాల సూపరిడెంట్ డాక్టర్ రేష్మ మాట్లాడుతూ బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని, ఇటువంటి ఘటనలపై ప్రత్యేక చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. నిందితులకు కఠిన శిక్ష విధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కార్యకర్తలకు అందుబాటులో బుర్రా



కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 17

మాజీ శాసనసభ్యులు కందుకూరు వైకాపా ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటారని వైకాపా కార్యాలయం శనివారం ఓ ప్రకటనలో పేర్కొంది. కావున నాయకులు కార్యకర్తలు ఆదివారం వైసీపీ కార్యాలయంలో బుర్రా ను కలవవచ్చునని పేర్కొంది.

## బైకును ఢీ కొట్టింది వాహనం బైకు నడుపుతున్న వ్యక్తికి గాయాలు

గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 17

గిద్దలూరు పట్టణ శివారులో గిద్దలూరు టు అమరావతి రోడ్ లోని కొత్తపట్నం రెస్టారెంట్ సమీపంలో బైకును ఫోర్ వీలర్ వాహనం ఢీ కొట్టిన సంఘటన శనివారం 7.30 గంటల సమయంలో చోటుచేసుకుంది ఈ సంఘటనలో బైక్ నడుపుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి క్షతగాత్రుని ఇరుగు పొరుగు వారు గమనించి 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు గిద్దలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.



# నూతన సాంకేతిక పరిజ్ఞానానికి ప్రాధాన్యత ఇవ్వాలి

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఎంఈఓ 2 వెంకటరత్నం





కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 17

కొమరోలు మండలం లోని అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శనివారం కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి ప్రభుత్వ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్ అధ్యక్షత వహించగా, ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ నూతనంగా అమల్లోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన పెంచుకొని, దానిని సమర్థవంతంగా వినియోగం చేయాలని ఆయన ప్రధానోపాధ్యాయు లను కోరారు. పాఠశాలల అభివృద్ధికి విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్యాల కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యుల సహకారంతో పాటు గ్రామస్తుల సహకారంతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా డ్రాప్ అవుట్స్ సంపూర్ణంగా తగ్గించాలని, వాటితో పాటు బాలికల విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాలలో అమలు జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమగ్ర పోషకాలపై శిక్షణ కార్యక్రమం




పొన్నూరు పెన్ పవర్ ఆగస్టు 16

పొన్నూరు మండలంలో ములుకుదురు గ్రామంలో సమగ్ర పోషకాల యాజమాన్యం పై రైతులకు శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి లాం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుండి అగ్రానమి శాస్త్రవేత్త డాక్టర్ ఎం వెంకట్ రాములు పాల్గొన్నారు. వరిలో నత్రజని భాస్వరం పొటాష్ ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే ముడి జింకు దుక్కిలో 20 కేజీలు ఒక ఎకరానికి వేసుకోవాలని తెలిపారు. ముడి జింకు దుక్కిలో వేసుకోవడం కుదరకపోతే చిలేటెడ్ జింక్ పాటుగా రెండుసార్లు వారం రోజుల వ్యవధి తో పిచికారి చేయాలని తెలిపారు. పొటాష్ ను దుక్కిలో చిరుపొట్ట దశలో రెండు దఫాలుగా కలిపి 50 కేజీలు వాడుకోవాలని తెలిపారు. వ్యవసాయ సహాయ సంచాలకులు వి రామకోటేశ్వరి ములుకుదురు నందూరు చింతలపూడి గ్రామాలలో నీ రైతులకు వరి బిపిటి 52 04 గ్రామీణ విత్తనోత్పత్తి పథకం లో భాగంగా మొదటి దఫా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో నారుమడి తయారీ, యాజమాన్యం కలుపు నివారణ చర్యల గురించి తెలియజేశారు. జిల్లా వనరుల కేంద్రం నుండి విచ్చేసిన వ్యవసాయ అధికారి ఎం రాజీవంసీ మాట్లాడుతూ ఎరువులు అవసరానికి మించి వాడరాదని అలా ఎక్కువ వాడినట్లయితే నేలలు చౌడువారతాయని తెలిపారు. ఎక్కువ బలం వాడితే ఎక్కువ దిగుబడి వచ్చేది ప్రస్తుత పరిస్థితిలో లేదని తెలియజేశారు. తదుపరి గ్రామం రైతు నాయకులు బొర్రు రామారావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు ఎరువులు సక్రమంగా వాడుకొని మంచి దిగుబడి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చింతలపూడి, నందూరు, ములుకుదురు గ్రామ వ్యవసాయ నాయకులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు మానుకోకుంటే బుద్ధి చెబుతాం



పుల్లలచెరువు పెన్ పవర్ ఆగస్టు 17

ఎరిక్షన్ బాబుపై ఆరోపణలు అవాస్తవమని పుల్లలచెరువు టీడీపీ నాయకులు ఎమ్ పిటిసి సభ్యులు మేడికొండ రాధాకృష్ణ అన్నారు. శనివారం సాక్షి దినపత్రికలో ఎర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఎరిక్షన్ బాబుపై ప్రచురితమైన కథనాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అసత్య ప్రచారాలు మానుకోకుంటే బుద్ధి చెబుతాం అని ఆయన అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో సమావేశంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా నిజాయితీగా పార్టీ అభివృద్ధి కోసం క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పనిచేస్తున్న ఎరిక్షన్ బాబుపై పోలీస్ శాఖ అధికారుల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని వచ్చిన కథనం పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఇది పూర్తిగా అసత్యపు ప్రచారమని అన్నారు. ఆ పత్రికకు విశ్వసనీయత, విలువలేవని దుయ్యబట్టారు. పత్రికలు నిజాన్ని ప్రచురించాలి తప్ప ఎలాంటి అసత్యపు కథనాలు ప్రచురించి పత్రికా విలువలను కోల్పోవద్దని వారు హితవు పలికారు. ఎరిక్షన్ బాబు పార్టీ కార్యకర్త స్థాయి నుండి టిడిపిలో క్రియాశీలకంగా వ్యవహరించి అధినేత వద్ద మంచి పేరు సంపాదించుకున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ఎర్రగొండపాలెం ఇన్చార్జిగా గత ఎన్నికల్లో అన్ని వర్గాల మన్ననలు పొంది వైసిపి అభ్యర్థి గెలిచినప్పటికీ నైతికంగా ఎరిక్షన్ బాబు గెలిచినట్లు పని చేసాడని వారన్నారు. వాస్తవాలను తెలుసుకొని కథనాలు రాస్తే మంచిదని వారన్నారు. సమావేశంలో పుల్లలచెరువు సర్పంచ్ బడిపాటి ఓబులేష్, గజ్వేల్లి భాస్కరరావు, కొలుకులూరి కుమార్, బడిపాటి ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన పీడీ హెన్నా సుజనా





గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 17:

మండలంలోని పలు చోట్ల అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హెన్నా సుజనా శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వివరాలలోనికి వెళితే ఉలవపాడు ప్రాజెక్ట్, ఐ.సీ.డీ.ఎస్ పరిధిలోని గుడ్లూరు మండలంలోని చేవూరు గ్రామములో ఉన్న 1, 2, 3 అంగన్వాడీ కేంద్రాలను ప్రాజెక్ట్ డైరెక్టర్ హెన్నా సుజనా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా పీడీ ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో గల పలు రికార్డులను, రిజిస్టర్లను, ముఖ్యంగా స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పౌష్టికాహారాన్ని గుడ్లు, పాలు, చిక్కి తదితరాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలన చేశారు. కార్యకర్తలకు ఫ్రీ స్కూల్ కార్యక్రమాలు బాగా చేయించమని ఆదేశించారు. చిన్నారుల పీ1, పీ2 బుక్స్ ను పరిశీలించి, పిల్లలచేత వాటిని పలకరించారు. అంతేకాకుండా కార్యకర్తలను యూప్ ల గురించి అడిగి తెలుసుకొని, నూతన యాప్ ల వినియోగం గురించి కార్యకర్తలకు పీడీ వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ టీ.అరుణ, సూపర్వైజర్ కె.కామేశ్వరి, ఆయా అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ ఆలయం సందర్శించిన కోటిపాటి జనార్ధన్, యారావా శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, దేవరపు మాలాద్రి



పెన్ పవర్ పామూరు ఆగస్టు 17

మండలంలోని మోట్లపాడు గ్రామం వద్ద శనివారం నూతనంగా నిర్మించిన పోలేరమ్మ తల్లి ఆలయాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు, యారావ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, సందర్శించుకున్నారు. అనంతరం పోలేరమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు . అనంతరం టిడిపి నాయకులకు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి అభివృద్ధిపై దృష్టి సారించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇర్రి కోటిరెడ్డి, దేవరపు మాలాద్రి, షేక్ నాయబ్ రసూల్, మహేష్, రసూల్(కావేరి), టిడిపి నాయకులు, కార్యకర్తలు, మోట్లపాడు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శనివారం నుంచి 24 గంటల పాటు గిద్దలూరులో ప్రవేట్ వైద్యశాలలు బంద్




గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 17

గిద్దలూరు లోని ప్రైవేట్ వైద్యశాలలు శనివారం నుంచి 24 గంటలు బంద్ పాటిస్తున్నాయి. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు బంద్ ప్రకటించినట్లుగా ప్రవేట్ వైద్యశాలల యాజమాన్యాలు ప్రకటించాయి. కోల్ కత్తా లోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలి పై జరిగిన అత్యాచారం ' హత్యకు నిరసనగా భారతీయ వైద్య సంఘం ఐ.ఎం.ఏ ఒకరోజు బందుకు పిలుపునిచ్చింది. ప్రైవేట్ వైద్యశాలలు 24 గంటల పాటు వైద్య సేవలు బహిష్కరించి వైద్యురాలి అత్యాచారం హత్యకు సంతాపం తెలియజేయాలని ప్రైవేట్ వైద్యశాలల యాజమాన్యాలు నిర్ణయించాయి. ఎమర్జెన్సీ సేవలు మాత్రం కొనసాగుతాయని ప్రైవేటు వైద్యశాలల యాజమాన్యాలు తెలిపాయి. శనివారంనాడు డాక్టర్లు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు రాత్రి తిరిగి కోవొత్తులతో ర్యాలీ నిర్వహించి సంతాపం తెలిపారు అత్యాచారం కు పాల్పడి హత్య చేసిన వారిని గుర్తించి వారుఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## గ్యాంబ్లిర్ల ఆట కట్టించిన ఎస్సై, పది మంది పట్టువేత

వేటపాలెం ,పెన్ పవర్ , ఆగస్టు 17

వేటపాలెం నూతన ఎస్సై వెంకటేశ్వర్లు గ్యాంబ్లింగ్ కార్యకలాపాలపై ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలో ఆయన శనివారం వేటపాలెం సర్వోదయ కాలనీలో పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకొని 2300 నగదు స్వాధీనపరచుకున్నారు. అలాగే చట్ట విరుద్ధమైన సింగిల్ నెంబర్ ఆట నిర్వహిస్తున్న ముగ్గురిని పట్టుకొని 1970 రూపాయల నగదు స్వాధీనపరుచుకున్నారు. ఈ రెండు ఘటనలపై కేసులు నమోదు చేశామని ఎస్ఐ వెంకటేశ్వర్లు చెప్పారు. నిరంతరం దాడులు చేస్తామన్నారు.



# కొమరోలు పోలీసు స్టేషన్‌కు చెందిన ఇరువురు కానిస్టేబుల్‌లకు ఉత్తమ సేవ పురస్కారాలు

**స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్న రవి కొండలు,నరేష్ కుమార్.**

**ఇరువురు కానిస్టేబుళ్ల సేవలను కొనియాడిన జిల్లా అధికారులు.**

**రవి కొండలు, నరేష్ కుమార్ లను అభినందించిన కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు రైటర్ షేక్ సలీం తదితర సిబ్బంది.**

**కొమరోలు పోలీస్ స్టేషన్ కే గర్వకారణం అంటున్న పలువురు పట్టణ ప్రముఖులు.**





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 16.**

కొమరోలు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్స్ గా పనిచేస్తున్న ఏ .రవి కొండలు,కే.నరేష్ కుమార్ లకు ఉత్తమ సేవ అవార్డులు లభించాయి. భారత 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఒంగోలులోని పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకలలో జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన పలువురికి రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ,జిల్లా కలెక్టర్ తమీం అన్సరియా, జిల్లా ఎస్పీ ఏ. ఆర్ .దామోదర్ అవార్డులు ,ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు .కాగా బేస్తవారిపేట గ్రామానికి చెందిన రవి కొండలు కొమరోలు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు .అలాగే గిద్దలూరు మండలం జయరాంపురం గ్రామానికి చెందిన కే నరేష్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్లో గత 5లుగా కానిస్టేబుల్ గా పనిచేస్తున్నారు. రవి కొండలు, నరేష్ కుమార్ లు అందిస్తున్న మెరుగైన సేవలను వివరిస్తూ జిల్లా ఎస్పీ ఏ ఆర్. దామోదర్ కు కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు, రైటర్ సలీం సిఫారసు చేశారు. ఆ మేరకు కొమరోలు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రవి కొండలు, నరేష్ కుమార్ లను ఉత్తమ సేవ పురస్కారాలకు ఎంపిక చేశారు. గురువారం ఒంగోలులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీం అన్సారీయా, జిల్లా ఎస్పీ ఏ ఆర్. దామోదర్, తదితర జిల్లా, డివిజన్ అధికారులు ఉత్తమ పురస్కారాలకు ఎంపికైన రవి కొండలు, నరేష్ కుమార్లకు మెడల్స్, ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు .రవి కొండలకు జ్ఞాపిక ప్రశంసాపత్రంతో సన్మానించగా ,నరేష్ కుమార్ కు 2021 సంవత్సరానికి గాను డీజీపీ కమాండర్ డిస్క్ రివార్డు, మెడల్, ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఉత్తమ సేవా అవార్డులకు ఎంపికై జిల్లా స్థాయి అధికారులతో ప్రశంసా పత్రాలను అందుకున్న కానిస్టేబుళ్లు రవి కొండలు, నరేష్ కుమార్ లు కొమరోలు పోలీస్ స్టేషన్ కు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టారని పేర్కొంటూ కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు ,స్టేషన్ రైటర్ షేక్ సలీం పలువురు కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు, స్టేషన్ సిబ్బంది వారిని అభినందించారు. ఇక కొమరోలు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు కూడా రవి కొండలు, నరేష్ కుమార్ లను అభినందించారు. తమ సర్వీసులో అవార్డులు పొందడం ఇదే ప్రధమమని పేర్కొంటూ సంతోషం వ్యక్తం చేస్తూ, తమకు ఉత్తమ సేవ ప్రశంస పత్రాలు లభించుటకు సహకరించిన కొమరోలు ఎస్సై మధుసూదన్ రావుకు స్టేషన్ రైటర్ సలీం కు ,తమ అవార్డులు అందించి అభినందించిన రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలకు రవి కొండలు, నరేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఏకగ్రీవంగా ఎస్ఎంసీ ఎన్నిక



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 17**

అయ్యవారి పల్లి ఎస్ఎంసీ ఎన్నికలు పాలేటి కొండయ్య ఆవుల నరేష్, మంచాల మల్లికార్జున ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. నూతన ఎస్ఎంసీ చైర్మన్ గా మంచాల మాలకొండ్రాయుడు, వైస్ చైర్మన్ గా తలపుల కుమారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ డేగా వెంకటేశ్వర్లు , కుమ్మరి మాల్యాద్రి, మంచాల రమణయ్య, గోగుల వేణు, కూడలి భాస్కర్ నాయకులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మాలకొండ



**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగస్టు 17**

అయ్యవారిపల్లి పంచాయతీ లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. తెలుగు రాష్ట్రాల నుండే కాక ఇతర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి మొక్కలు తీర్చుకున్నారు. శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 18,29,025 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ఉపకమీషనర్, కార్యనిర్వాహనాధికారి కె. బి.శ్రీనివాసరావు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## అన్న క్యాంటీన్ కు లక్ష నూట పదహార్లు విరాళం అందించిన రిటైర్డ్ ఉద్యోగి



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 17**

గిద్దలూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ కు దాతలు విరాళాలు అందచేస్తూ తమ వంతు సహకారం అందిస్తున్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి రాచర్ల మండలం, గుడిమెట్ట పంచాయతీలోని కొత్తపల్లె గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి రెడ్డి శ్రీరామాంజనేయ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గిద్దలూరు పట్టణంలో పేదల ఆకలి తీర్చేందుకు ఆగస్టు 31 వ తేదీన పునః ప్రారంభం కానున్న అన్న క్యాంటీన్ అభివృద్ధి కోసం తన వంతు సహకారంగా రూ. 100116-00 ల చెక్కును ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి అందచేశారు. అన్న క్యాంటీన్ అభివృద్ధికి సహకారం అందించిన రిటైర్డ్ ఉద్యోగికి ఎమ్మెల్యే ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాచర్ల బెస్తవారిపేట మండల అధ్యక్షులు కటికే యోగానంద్, సొరెడ్డి మోహన్ రెడ్డి, గోపిరెడ్డి జీవన్ రెడ్డి, దూదేకుల సైదులు తదితరులు పాల్గోన్నారు.

## రవాణా సౌకర్యం లేని గ్రామాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా

**న్యాయ విజ్ఞాన సదస్సు**

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్**




**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 17**

రవాణా సౌకర్యం లేని గ్రామాలను గుర్తించి, అక్కడి ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతన్నది లేనిది సమాచారం తెలుసుకొని, వారికి వివిధ రకాల ప్రభుత్వ పథకాలు,ఫలాలు అందాలనే సదుద్దేశంతో ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ' ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశముల మేరకు గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో గిద్దలూరు మండలంలోని అంబవరం ' వెల్లుపల్లి గ్రామాలను గుర్తించి అక్కడి ప్రజలకు వివిధ రకాల ప్రభుత్వ పథకాలపై ' వివిధ రకాల చట్టాలపై శనివారం అవగాహన సదస్సును ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఉచిత న్యాయ సలహా సర్వీసెస్ కింద టోల్ ఫ్రీ నెంబర్ 15100 గురించి వివరించారు తల్లిదండ్రులు' సీనియర్ సిటిజన్ మెయింటినెన్స్ చట్టం, ప్రో నోట్లు ,ఉచిత న్యాయ సహాయం,బాల కార్మికుల నిర్మూలన చట్టం,బాల్య వివాహ నిషేధ చట్టం,మానసిక వైకల్యం కలిగిన వారికి వైద్య సదుపాయాలు,14 సంవత్సరముల లోపు బాల బాలికలకు నిర్బంధ ఉచిత విద్య,వరకట్న నిషేధ చట్టం, ప్రోనోట్లు రాసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు.జడ్జి స్కూల్ పిల్లలతో చదువు గురించి సంభాషించారు. ఈ కార్యక్రమంలో అంబవరం సర్పంచి ఎస్.కృపమ్మ, ఉప సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి,పంచాయితీ సెక్రటరీ పి. రామకృష్ణారావు, వీఆర్వో జి. అచ్చయ ' వెల్లుపల్లి పంచాయతీ సెక్రటరీ కె.గంగాధర్ ఎల్లుపల్లి గ్రామం మహిళా పోలీస్ కే .అరుణ, గిద్దలూరు ప్యానల్ లాయర్ ఎం.పిచ్చయ్య యాదవ్,పారాలీగల్ వాలంటీర్ అద్దంకి.మధుసూదన్ రావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని కలిసిన రూరల్,అర్బన్ సి.ఐలు



**పలమనేరు ఆగస్టు 17, (పెన్ పవర్):**

పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన పలమనేరు అర్బన్ సీఐ నరసింహ రాజు, పలమనేరు రూరల్ (పెద్దపంజాణి, బైరెడ్డి పల్లి ) సీఐ మురళీ మోహన్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాన్ని అందించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విదినిర్వహణలో నిజాయితీగా వ్యవహరించి మంచి పేరు తీసుకుని రావడమే కాకుండా, శాంతిభద్రతలు మరియు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని ఆయన సూచించారు.

## నేడే ప్రమాణ కావలి మండల ఆర్యవైశ్య సంఘ ప్రమాణస్వీకారాన్ని జయప్రదం చేయండి తటవర్తి రమేష్



**కావలి పెన్ పవర్ ఆగస్టు 17**

కావలి పట్టణంలో 2024 నూతనంగా ఎన్డీఏ కూటమి రాష్ట్రం లో అధికారంలోకి వచ్చిన తర్వాత కావలి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు తట్టవర్తి రమేష్ కావలి పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయ కులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ, నేడు కావలి పట్టణంలో ఆర్యవైశ్య నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి కావలి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు మరియు వాణిజ్య విభాగం వారు బృందావనం కళ్యాణ మండపంలో ఉదయం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి టీ.జీ వెంకటేష్ టీ.జీ .భరత్ అలాగే ఆర్యవైశ్య నాయకులు కావలి నియోజకవర్గ శాసనసభ్యులు ముఖ్య అతిథిగా కావ్య కృష్ణారెడ్డి పాల్గొంటున్నారు. కాబట్టి ఆర్యవైశ్యులు అందరూ తప్పక ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కావలి పట్టణ ఆర్యవైశ్యలను, నాయకులు తటవర్తి రమేష్ కోరారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బలరామ్

**చీరాల, ఆగస్టు 17,పెన్ పవర్**

చీరాలలో పలువురిని, మాజీ ఎమ్మెల్యే కరణం బలరా మకృష్ణమూర్తి పరామర్శించా రు.చీరాల మున్సిపల్ పరిధిలో 11వ వార్డు నివాసి స్వర్గీయ జాగర్లమూడి సురేంద్ర బాబు సతీమణి జాగర్లమూడి నాగేం ద్రమ్మ మృతి చెందగా, నాగేంద్ర మ్మ పార్థివ దేహాన్ని,చీరాల మా జీ ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి సందర్శించి, ఘనం గా నివాళులర్పించారు. చీరాల మున్సిపల్ పరిధిలోని,9వ వా ర్డు నివాసి మల్లెల జయరాజు సతీమణి రాజకుమారి మృతి చెందగా, రాజ కుమారి పార్థివ దేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. వారి వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయా కార్యక్ర మాలలో మాజీఎమ్మెల్యే కరణం బలరామ్ వెంట, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జైసన్ బాబు, ము న్సిపల్ కౌన్సిలర్ మల్లెల లలిత రాజశేఖర్, ఇతర కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.



## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన

# గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బాధిత కుటుంబానికి రూ.5లక్షల రూపాయల చెక్కు అందచేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 17**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ పలువురు బాధిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. బెస్తవారిపేట గ్రామానికి చెందిన కాలువ మణికంత గత సంవత్సరం సెప్టెంబర్ 22 వ తేదీన ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మరణించారు. ఈ విషయం పై గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేయగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు చేశారు. సంబంధిత చెక్కును బాధితుడి సతీమణి వసుందరకు ఎమ్మెల్యే అందచేశారు కాకుండా అర్ధవీడు గ్రామంలో విద్యుత్ షాక్ కు గురైన యండాల రంగస్వామి కి చెందిన 2గేదెలు మృతి చెందగా వారికీ రూ. 65 వేలు చెక్కును, కాకర్ల గ్రామానికి చెందిన మహబూబ్ పీరాకు చెందిన 13 గొర్రెలు విద్యుత్ షాక్ తో మృతి చెందగా వారికీ రూ. 1.30000 ల చెక్కును, అర్ధవీడు మండలం చింతమల్లెలపాడు గ్రామంలో విద్యుత్ షాక్ కు గురై బోగెం లింగయ్య కు చెందిన ఒక గేదె మరణించగా వారికీ రూ. 40.000 లు చెక్కును వారికీ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఏ కష్టం వచ్చిన అండగా నిలుస్తారని, ప్రజా శ్రేయస్సు, సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని చేసిన మేలును ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు బాధిత కుటుంబాలు పాల్గోన్నారు.




## వాయిదా 11 పాఠశాలలకు

# యాజమాన్య కమిటీ ఎన్నికలు పూర్తి

**నాలుగు మండల పరిషత్ పాఠశాలలు, 7 ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్య కమిటీలకు ఎన్నికలు నిర్వహణ**

**ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు -పర్యవేక్షించిన కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం**




**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 17**

కొమరోలు మండలంలో గత వారంలో నిర్వహించిన పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలలో వాయిదా పడిన 11 పాఠశాలలకు శనివారం ఎన్నికల నిర్వహించామని కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం తెలిపారు. మండల పరిషత్ యాజమాన్య పరిధిలోని ఎర్రగుంట్ల, మిట్టమీది పల్లె, అక్కపల్లె, బాదినేని పల్లె పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు అని వార్య కారణాల వలన వాయిదా పడ్డాయి. వాటితో పాటు ఎస్ బి ఎన్ ఆర్ ఎం విద్యాసంస్థల యాజమాన్యం పరిధిలోని మరో ఏడు పాఠశాల ఎన్నికలు కూడా అప్పట్లో వాయిదా పడ్డాయి. వాయిదా పడిన 11 పాఠశాలల యాజమాన్య కమిటీలకు శనివారం ఎన్నికల నిర్వహించామని ,చైర్మన్ వైస్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎంఈఓ తెలిపారు. ఎర్రగుంట్ల మండల ప్రాథమిక పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గా కే రామస్వామి, వైస్ చైర్మన్ గా ఆర్ వెంకటేశ్వర్లు, మిట్టమీద పల్లె మండల ప్రాథమిక పాఠశాల చైర్మన్ గా పి గురు లక్ష్మి వైస్ చైర్మన్ గా వి.రమణమ్మ, అక్క పల్లె మండల ప్రాథమిక పాఠశాల చైర్మన్ గా కే రంగమ్మ, వైస్ చైర్మన్ గా జి రంగలక్ష్మి, బాదినేని పల్లెలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల చైర్మన్ గా ఎం పెద్ద ఆంజనేయులు, వైస్ చైర్మన్ గా జి శ్రావణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆయన తెలిపారు. దీనితో కొమరోలు మండలంలోని అన్ని పాఠశాలలకు యాజమాన్య కమిటీ ఎన్నికలు పూర్తి అయ్యాయని, ఎన్నికైన చైర్మన్లు వైస్ చైర్మన్లు పాఠశాలల అభివృద్ధికి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎంఈఓ 2 వెంకటరత్నం కోరారు.

## పదమూడవ రోజున శ్రావణమాస పూజలు





**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 17:**
శ్రావణమాసం పర్వదినం సందర్భంగా పదమూడవ రోజైన శనివారం పారాయణ కార్యక్రమం కొన్నిపాటి చిదంబరరావు–భానుమతి దంపతుల గృహములో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించడం జరిగిందని శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభిరామ అనే భక్తుడు ధ్యాననిష్టలో ఉండగా ఆ దేశ రాజు ఆలయా నికి రాగా అందరూ రాజుకి నమస్కరించి గౌరవించారు.కానీ రాజుని భక్తుడు పట్టించుకోలేదు.రాజు తట్టి ఈ రోజు తిథి ఏమని అడుగగా పౌర్ణమి అన్నాడు కానీ ఆ రోజు అమావాస్య, భక్తుని మాటను నిజం చేయడానికి అమ్మ తన చెవి కమ్మను విసిరివేసిందన్నారు. అంతా వెలుగు ప్రసరించిందని,అమ్మ లీలలు అమోఘం,అద్భుతం అన్నారు. ఈ కార్యక్రమంలో మానెపల్లి ధనలక్ష్మి, ఎండూరి సూర్యప్రభ, మద్దుల నళిని , ఆత్మూరి లక్ష్మీ సునీత, కాలంగి హేమలత, మాటూరు స్వరూపారాణి, తూనుగుంట్ల సుజాత మరియు శ్రీవాణి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కోల్ కతాలో జూనియర్ డాక్టర్ పై జరిగిన హత్యాచార ఘటనకు నిరసనగా ర్యాలీ

***దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్***

***24 గంటలపాటు వైద్య సేవ లు బంద్***




**చీరాల, ఆగస్టు17, పెన్ పవర్**
కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ, చీరాల పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో, వైద్యులు సమ్మె చేసి, పుర వీధులలో ర్యా లీ నిర్వహించి, చీరాల గడియా రస్థంభం సెంటర్లో మానవహారం గా ఏర్పడి, దోషులకు కఠిన శిక్ష పడేలా, ప్రభుత్వం యుద్ధ ప్రాతి పదికన తగిన చర్యలు చేపట్టాలని, వైద్యులు, వైద్య సిబ్బంది డిమాండ్ చేశారు.ఈ సందర్భం గా ఐయంఏ ప్రతినిధులు మా ట్లాడుతూ,24 గంటల పాటు ఓపీ సేవలు నిలిపివేశామని, ఈ రోజు అనగా శనివారం ఉ దయం 6 గంటల నుండి, రేపు అనగా ఆదివారం ఉదయం 6 గంటల వరకు సమ్మె కొనసాగు తుందన్నారు. ఎమర్జెన్సీ, క్యా జు వాలిటీ సర్వీసులు మినహా, మిగిలిన వైద్య సేవలను నిలిపి వేశామని వివరించారు.నిరసన కార్యక్రమంలో చీరాలవైద్యులు, వైద్య సిబ్బంది, ల్యాబ్ అండ్ ఎ క్స్ రే టెక్నీషియన్స్,ఆయా పార్టీ ల నాయకులు, పలు సంఘాల, సంస్థల ప్రతినిధులు తదితరు లు మద్దతుగా పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ క్యాన్సర్ పై అవగాహన అవసరం

**ఎమ్మెల్యే అమరనాథరెడ్డి**

**పలమనేరు ఆగస్టు 17, పెన్ పవర్**
క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి నివారణకు సంబంధించిన పోస్టర్లను స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం క్యాన్సర్ వ్యాధిని నివారించేందుకు పలు అవగాహన కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే నివారణ చర్యలు సాధ్యమన్నారు. అనంతరం స్థానిక బాలిక ఉన్నత పాఠశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు జరిగింది.క్యాన్సర్ లో రకాలు,వాటిని ఎదుర్కోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు చర్యలపై పత్తికొండ పి.హెచ్.సీ వైద్యులు మల్లికార్జున రెడ్డి వివరించారు. అదేవిధంగా ఆసంఘ రాష్ట్ర అధ్యక్షులు టీ. ప్రభాకర్ రావు క్యాన్సర్ కు చికిత్సలందించే ఆసుపత్రుల వివరాలను తెలియజేశారు.సెంట్రల్ యాక్షన్ కమిటీ చైర్మన్ మరియు సంఘ ప్రధాన కార్యదర్శి వి.బి.టి.రాజు క్యాన్సర్ లక్షణాలు,మొదట్లో వ్యాధిని ఎలా గుర్తించాలి, ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేసారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు దామోదర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి జనార్ధన్ మరియు పలమనేరు నియోజకవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## కావలి ఐఎంఏ ఆధ్వర్యంలో కోల్కత్తా మహిళా డాక్టర్. పై జరిగిన

# హత్యాచారానికి వ్యతిరేకంగా నిరసన శిబిరం

### మద్దతు తెలిపిన కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి

**కావలి పెన్ పవర్ ఆగస్టు 17**
కోల్కత్తా ఏ .జి కార్ మెడికల్ కాలేజీ వైద్యశాల నందు విధులు నిర్వహిస్తున్న మహిళ వైద్యురాలు డాక్టర్ మౌనిత దేవనాద్ పై జరిగిన హత్యాచారాన్ని ఖండిస్తూ, శనివారం ఉదయం స్థానిక కావలి ఏరియా వైద్యశాలలోని బ్రిడ్జి సెంటర్ కూడలిలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఐఎంఏ కావలి శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాలు మహిళా సంఘాలు స్వచ్ఛంద సేవ సంస్థల మద్దతు, నిరసన శిబిరాన్ని నిర్వహించారు. ఈ నిరసన శిబిరంలో కావలి ఐఎంఏ శాఖ అధ్యక్షులు డాక్టర్. సుబ్బారావు సెక్రెటరీ డాక్టర్. గోపికృష్ణ కోశాధికారి డాక్టర్. శివప్రసాద్ ఐఎంఏ ముఖ్య సలహాదారుడు డాక్టర్ బెజవాడ రవికుమార్ డాక్టర్. ప్రవీణ్ ,డాక్టర్. రోహిత్ ఐఎంఏ ఉమెన్స్ వింగ్ లీడర్స్ డాక్టర్. ఉషారాణి, డాక్టర్. ఉష, డాక్టర్. రష్మీ మరియు డాక్టర్. మాలినీదేవి పట్టణంలోనే ఉన్న వైద్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న డాక్టర్లు మాట్లాడుతూ, ఒక మహిళ వైద్యురాలపై అత్యంత పాసివికమైన ఏకమైన నీచకరమైన రీతిలో జరిగిన ఈ హత్యా నేరంలో పాల్గొన్న క్రూరం మృగాలను ప్రభుత్వం వెంటనే కోర్టు ముందు ప్రవేశపెట్టి కఠినమైన శిక్షలు విధించాలని వైద్య కళాశాల ఆసుపత్రిలో మరియు కార్పొరేట్ ఆసుపత్రిలో భద్రత ప్రమాణాలను పెంచి ఆడపిల్లల



మానప్రాణాలు కాపాడాలని తెలిపారు. కావలి శాసనసభ్యులు కావ్య మద్దతు. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి నిరసన శిబిరానికి హాజరై సంఘీభావం తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ, దోషు లు త్వరలోనే కఠిన శిక్షలు విధిస్తారని రానున్న కాలంలో చట్టసభల్లో డాక్టర్లకు రక్షణ చట్టాన్ని మెరుగుపరిచే దానికి కృషి చేస్తానని వైద్యులందరూ ఆత్మస్థైర్యంతో ఉండాలని వారికి రానున్న కాలంలో తన అండదండలు ఎల్లవేళలా అందిస్తూ కాపాడతానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



పరిపాలనలో ప్రతి ఒక్కరికి ఆడబిడ్డలకు రక్షణ ఉంటుందని తెలిపారు. నేషనల్ ఐఎంఏ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా శనివారం అన్ని వైద్యశాలలో 24 గంటల పాటు ఓపీలు నిలిపివేయడం జరిగినది. అనంతరం శనివారం సాయంకాలం 6:00 నుండి 7:00 వరకు కావలి క్రిస్టియన్ పేట లోని లైఫ్ కేర్ హాస్పిటల్ నుండి గవర్నమెంట్ ఏరియా వైద్యశాల వైద్యులందరు మహిళాసంఘాలు, స్వచ్ఛంద సేవ సంస్థలు, అందరూ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## జవాబుదారీ తనంతో అధికారులు వ్యవహరించాలి

***–ఎంపీపీ లలిత కుమారి***






**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 17**
ప్రభుత్వ శాఖలకు చెందిన ప్రతి ఉద్యోగి ప్రజలకు జవాబు దారి తనంతో బాధ్యతగా వ్యవహరించాలని భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత కుమారి అన్నారు.భట్టిప్రోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సమావేశాలలో జరిగింది.ఎంపీపీ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా సంబంధిత అధికారులు అందరూ గ్రామాలలో పారిశుధ్య నివారణ చేసి, శానిటేషన్ నిర్వహించి బ్లీచింగ్ చల్లాలన్నారు.ప్రతి శుక్రవారం డ్రై డే గా అధికారులు పాటించాలన్నారు. అధికారులకు గ్రామ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఆమె సూచించారు.ప్రతి అధికారి సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని, రానివారికి మెమోలు ఇవ్వాలని ఆమెఎండిఓ కు సూచించారు. సమావేశానికి తప్పనిసరిగా ప్రతి డిపార్టుమెంటుకు సంబంధించిన ఏఈలు హాజరుకావాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో అజెండాలోని పలు అంశాలపై చర్చలు జరిపి సభ్యులు తీర్మానించారు. ముందుగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో పీజీ రెండవ సంవత్సర విద్యనభ్యసిస్తున్న మహిళా డాక్టర్ పై జరిగిన అఘాయిత్యానికి సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.ఈ సమావేశంలో ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్,ఇ ఓ పి ఆర్ డి.టి ఊహారాణి, జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి, మండల పరిషత్ వైస్ ఎంపీపీ కౌతరపు పిచ్చియ్య శాస్త్రి, ఎంపీటీసీలు దున్నా తిరుపతి బాబు,గద్దె సుశీల,కౌతరపు పద్మావతి,డొక్కు నాగ కుమారి,వాకా వెంకటనారాయణ, ఎన్ సాంబమ్మ,రావు రాజేశ్వరి, నన్నెపాముల చంటి పలు గ్రామాల సర్పంచ్ లు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## గిద్దలూరు ఎమ్మెల్యేను సన్మానించిన విద్యా కమిటీ చైర్మన్లు





**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 17**
గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని బెస్తవారిపేట మండల టీడీపీ నాయకులు పూనూరు భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, ఖాజీపురం గ్రామ ఎంపీయూపి స్కూల్ చైర్మన్, వైస్ చైర్మన్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘణంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఖాజీపురం ఎంపిలుపు స్కూల్ కమిటీ చైర్మన్ పూనూరు లింగేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్ యటగిరి ఆంజనేయులు, ఖాజీపురం ఫీల్డ్ అసిస్టెంట్ చలమల హర్షవర్ధన్ రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపిన విద్యా కమిటీ చైర్మన్లు గిద్దలూరు పట్టణంలోని లక్ష్మి మిల్క్ డైరీ ప్రాంగణంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని కంభం మండలం చిన్న కంభం, దేవనగరం స్కూల్ కమిటీ చైర్మన్లు, షేక్ ఖాజావలి చైర్మన్ గంటా ప్రశాంతి లు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘణంగా సన్మానించి వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇప్పల లక్ష్మిదేవి, గ్రామ పార్టీ అధ్యక్షులు అలవాల ప్రసాద్, అన్వర్, జలపాటి శ్రీనివాసులు, కొప్పుల శ్రీనివాసులు, లక్కు రంగయ్య, బాలకృష్ణ, నక్క ప్రసాద్, నవీన్ స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పరిహారం కాదు, ప్రమాదాలు జరగకుండా చూడడమే లక్ష్యం

**– విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**



**పెన్ పవర్, ఆగస్టు 17,అద్దంకి**
పరిహారము ఇప్పించడం కాకుండా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడటమే లక్ష్యంగా పనిచేయాలని విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. విద్యుత్ శాఖ అధికారులతో ఆయనసమీక్షా సమావేశం నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ షాక్ తో చనిపోయిన వారి వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గతంలో కాకుండా ప్రాణ నష్టాన్ని తగ్గించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు విద్యుత్ షాక్ తో చనిపోయిన వారు ఎలా మరణించారో రిపోర్టు తయారు చేయాలని పేర్కొన్నారు. అధిక ప్రాణ నష్టం ఏ విధంగా జరుగుతుందో అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భూమి దగ్గర వేలాడుతున్న వైర్ల కారణంగా కూడా విద్యుత్ షాక్ తో ప్రజలు, సిబ్బంది చనిపోతున్నట్లు తన దృష్టికి వచ్చిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాడుతున్న విద్యుత్ వైర్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు. విద్యుత్ లైన్ల మరమత్తులపై ప్రత్యేకంగా దృష్టి సారించి త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని వివరించారు. తదుపరి సమీక్ష నాటికి అధికారులందరు పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు సమస్యను తక్షణనే పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అలాకాకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన్నట్లయితే చర్యలు తప్పవని మంత్రి రవికుమార్ హెచ్చరించారు. విద్యుత్ షాక్ తో చనిపోయిన వారికి నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం తమ ప్రభుత్వ విధానం కాదని, అసలు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునే ప్రభుత్వమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. తమ ప్రభుత్వం నష్టపోయిన ప్రతీ కుటుంబానికి న్యాయం చేస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# వైయస్సార్ ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన అల్లినగరం వైసిపి నేతలు

### ప్రత్యేక వాహనాలలో ఇడుపులపాయకు తరలి వెళ్లిన వైసీపీ నేతలు కార్యకర్తలు





**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 17**
కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు శనివారం ఇడుపులపాయకు వెళ్లి అక్కడ వైయస్సార్ ఘాటు వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అల్లినగరం గ్రామానికి చెందిన వైసిపి ప్రముఖ నేతలు బంగారు విశ్వరూపం, గోల్కొండ అబ్దుల్ సుభాన్, చాంద్ భాషా ,ఎంపీటీసీ సభ్యులు జాదం వెంకటరమణ, తదితర నేతల ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన గోల్కొండ బ్రదర్స్ సత్తార్, గఫూర్, మజీద్ ఉపసర్పంచ్ పోతుగంటి మాబు, షేక్ అప్సర్ నక్క రామచంద్రుడు తోపాటు పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు శనివారం ప్రత్యేక వాహనాలలో ఇడుపులపాయకు చేరుకుని వైయస్సార్ ఘాట్ ను సందర్శించి అక్కడ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఆ సందర్భంగా అక్కడ ఉన్న వైసీపీ నేతలు అల్లినగరం నుంచి వెళ్లిన వైసీపీ నేతలు కా ర్య క ర్త లం ఆహ్వానించి భోజన సదుపాయాలు కల్పించారు. వైయస్సార్ ఘాట్ లో అనేక ప్రదేశాలను సందర్శించిన నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవిత విశేషాలను జ్ఞాపకం చేసుకున్నారు. వైయస్సార్ ఘాట్ ను సందర్శించడం దైవ మందిరాన్ని సందర్శించిన అనుభూతి తమకు కలిగిందని వారు పేర్కొన్నారు.

# వీరేపల్లి మోడల్ స్కూల్ విద్యాకమిటీ చైర్మన్‌గా తాటితోటి ప్రభాకర్

## వైస్ చైర్మన్‌గా పొట్టేళ్ల వెంకట రమణ -అభినందనలు తెలిపిన టీడీపీ నాయకులు నరేష్





**ఉలవపాడు, పెన్ పవర్, ఆగస్టు 17**

మండలం పరిధిలోని వీరేపల్లి గ్రామంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో విద్యా కమిటీ ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ నెల 8వ తేదీన అన్నీచోట్ల విద్యాకమిటి ఎన్నికలు జరుగగా, అప్పుడు పూర్తిస్థాయి కోరం సభ్యులు లేక వీరేపల్లి మోడల్ స్కూల్ లో విద్యా కమిటీ ఎన్నికలు వాయిదా పడగా, వాటిని శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికలో చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు మరో 13 మంది సభ్యులు ఎన్నుకోబడ్డారు. కొంత పోటీ వాతావరణం మధ్య ఎన్నికలు జరుగగా, చివరకు శాంతియుతంగా సభ్యులను ఎన్నుకున్నారు. మొత్తం 15 మంది సభ్యులను ఎన్నుకోగా, అందులో చైర్మన్ గా తాటితోటి ప్రభాకర్ ను, వైస్ చైర్మన్ గా పొట్టేళ్ల వెంకటరమణను ఎన్నుకున్నారు. అనంతరం వీరందరి చేత మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం ప్రతిజ్ఞ చేయించగా, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని వారు చేతులెత్తి ప్రతిజ్ఞ చేశారు.;నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ మెంబర్లకు స్కూల్ టీచర్లు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. వీరేపల్లి ఏపీ మోడల్ స్కూల్, విద్యాకమిటీ సభ్యులగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు 13 మంది సభ్యులకు స్థానిక టీడీపీ నాయకులు లక్కంరాజు నరేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కలకత్తాలో వైద్య విద్యార్థిపై పైశాచిక దాడికి నిరసనగా వైద్య సిబ్బంది ర్యాలీ

### దేశవ్యాప్తంగా ఓపి సేవలు నిలిపివేశారు





**పెన్ పవర్ పామూరు ఆగస్టు 17**

కలకత్తాలో వైద్య విద్యార్థిపై పైశాచిక దాడికి నిరసనగా వైద్య సిబ్బంది ర్యాలీ పట్టణములోని మమ్మీ డాడీ సెంటర్ నందు శనివారం ప్రభుత్వం మరియు ప్రైవేట్ వైద్య సిబ్బంది నిర్వహించారు. అనంతరం దోషులని వెంటనే కఠినంగా శిక్షించాలి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు మాట్లాడుతూ దేశ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే డాక్టర్లకు దేశంలో రక్షణ కరువైందని , డాక్టర్లపై దాడులు జరుగుతున్నాయని డాక్టర్లకు భద్రత రక్షణకు చట్టం తీసుకుని రావాలని డిమాండ్ చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గద్దె ఏడుకొండలు, డాక్టర్ చెన్న కృష్ణయ్య ,వై శ్రీనివాసులు, వెంకట్ కాలే, కే సురేష్, టి రమాదేవి, దీక్షితులు, మల్లికార్జున, సుభాని, శ్రీకాంత్, కార్తీక్, ఫణి కృష్ణ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత, నిజాయితీ లకు ప్రతి రూపమే

# సి.ఐ.నిమ్మగడ్డ సత్య న్నారాయణ

### పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు

### అంకితభావంతో విధులు నిర్వహించి అనేక అవార్డులు గెలిచిన సీఐ నిమ్మగడ్డ

### నిమ్మగడ్డ వంటి సిన్సియర్ అధికారి చీరాల ప్రాంతంలో సి. ఐ.గా ఉండటం అదృష్టం



**వేటపాలెం, ఆగస్టు 17,పెన్ పవర్**

నిబద్ధత, నిజాయితీ ల కు ప్రతిరూపమే, చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిమ్మగడ్డ స త్యన్నారాయణ అని, పట్టభద్రు ల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెం కట సుబ్బారావు అన్నారు. చీ రాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నిమ్మగడ్డ సత్యనారాయణ, స్వాతంత్ర్య వేడుకల సందర్భం గా బాపట్ల, చీరాల ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టర్ ల సమక్షంలో, రాష్ట్ర మంత్రి, బాపట్ల ఎంపి, జిల్లా ఎస్పీ ల చేతుల మీదగా, ఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్ అవా ర్డు అందుకొన్నసందర్భంగా,పట్ట భద్రుల సంఘం ఆధ్వర్యంలో, సీఐ ని కలిసి, అభినందించి, శా లువా కప్పి, జీడిపప్పు ప్యాకెట్ బహుకరించి, ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా సం ఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, సత్యనారాయణ ఎక్కడ పదవి నిర్వహించినా, అక్కడ నిబద్ధత తో, అంకిత భావంతో పనిచేయ టం వలననే, అనేక అవార్డులు పొందారని,అటువంటి సిన్సియ ర్ పోలీస్ అధికారి, తమ ప్రాం తంలో సిఐ గా ఉండటం, తమ కెంతో గర్వకారణంగా ఉందన్నా రు. కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంక ట సుబ్బారావు, ప్రధాన కార్య దర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసా ద్, సభ్యులు దోగుపర్తి గుణశే ఖర్, పెద్దలు ఊటుకూరి శ్రీమ న్నారాయణ, కృష్ణ మోహన్, వినీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన విద్యా కమిటీ ఎన్నికలు.. విద్యా కమిటీ ఎన్నికలు

## చిలకచర్ల మండల ప్రాథమిక పాఠశాల వాయిదా



**పెద్ద దోర్నాల, పెన్ పవర్ ఆగస్టు 17**

మండల పరిధిలో ఇటీవల జరిగిన విద్యా కమిటీ ఎన్నికలలో మండల పరిధిలో నాలుగు పాఠశాలల్లో ఎన్నికలు వాయిదా పడడం జరిగింది.అందులో భాగంగా తిరిగి ఎన్నికలు నిర్వహించేందుకు శనివారం ప్రభుత్వం నిర్ణయించడంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలను నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో జరిగిన ఎన్నికలలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఉత్కంఠ గా సాగిన ఈ ఎన్నికలలో వైసీపీ బలపరిచిన సింగా నాగభూషణం గెలుపొందడం జరిగింది. పరిశీలకులుగా రామచంద్ర కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహంతు నాయక్ మరియు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎల్ అనూష ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు స్థానిక పోలీసు వారు పగడ్బందీ చర్యలు చేపట్టడం జరిగింది.అదేవిధంగా మండలంలోని చిన్న దోర్నాల,చిలక చర్ల చెంచుకుంటగ్రామాలలో ఎన్నికలు నిర్వహించగా చిలక చర్ల గ్రామంలో నాలుగు తరగతులకు కోరం ఏర్పడగా సభ్యులను ఎన్నుకోవడం జరిగింది ఒక తరగతికి కోరం లేనందున ఎన్నికలు వాయిదా వేయడం జరిగిందని విద్యాశాఖ అధికారి ఎం మస్తాన్ నాయక్ తెలిపారు.ఈ ఎన్నికలలో వివిధ గ్రామాల నుండి విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది ప్రత్యేకంగా భద్రతా చర్యలు స్థానిక ఎస్సై అంకమ్మరావు ఆధ్వర్యంలోశాంతిభద్రతల సమస్య లేకుండా ఎన్నికలు నిర్వహించారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్ సింగా నాగభూషణం మాట్లాడుతు తాను ఈ ఉన్నత పాఠశాలలోనే చదువుకున్నానని, తాను చదువుకున్న పాఠశాలకు చైర్మేన్ గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఇక నుంచి విద్యాకమీటి చైర్మేన్ గా పాఠశాల అభివృద్ధికి ,విధ్యార్ధనివిద్యార్థుల విధ్యాభివృద్ధికి పాటు పీడతానన్నారు.అనంతరం విధ్యార్దులకు మధ్యాహ్నం విందు ఏర్పాటు చేశారు. అందుకు విద్యార్థులు నూతన చైర్మన్ కు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, సజావుగా, ఎన్నికలు జరిగాయి జరుగుటకు సహకరించిన గ్రామ పెద్దలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలలో పనిచేస్తున్న కస్తూర్బా గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యారాలు లింగం అనూష ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర కోట జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు పరిశీలకుడు మహంతు నాయక్. పాఠశాల చెందిన తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దర్శి డి.ఎస్.పిని కలిసిన దర్శి టిడిపి నాయకులు




**దర్శి, పెన్ పవర్ ఆగస్టు 17**

దర్శి డి.ఎస్.పి లక్ష్మీనారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసి శ్యాలువతో సత్కరించి, పుష్పగుచం అందజేసిన దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి యువనాయకులు దారం సుబ్బారావు, కొట్టె మల్లి, సీనియర్ టిడిపి నాయకులు సంగు కొండలు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు చిన్నా, నియోజకవర్గ ఐ.టిడిపి అధ్యక్షులు యస్.వి.రామయ్య,, తెలుగు యువత ఉపాధ్యక్షులు కల్లూరి సుబ్బు తదితరులు ఉన్నారు.

### ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో

## 67వ ఆవిర్భావ దినోత్సవం





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 17**

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్. బదిరుల ఆశ్రమ పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు బిర్యాని పంపిణీ చేస్తున్న అతిథులు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, టిడిపి బాపట్ల జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు ఎడ్లపాటి లక్ష్మీనారాయణ, జనసేన బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి మానవ విజేత తో పాటు బాపట్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చెన్నుపాటి రాంబాబు గొర్ల శ్రీనివాసరావు ఐజ యు కౌన్సిల్ సభ్యులు ఘట్టమనేని సురేష్ కుమార్ ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్ గౌరవ అధ్యక్షులు కోటు ఉమామహేశ్వరరావు, గణేష్ , ధనరాజ్, ప్రశాంత్ ,స్టాలిన్, లక్ష్మీనారాయణ, చిక్కాల కొండలరావు, సుభాష్ చంద్రబోస్, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఐఐఐ టి సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

**-రవికిరణ్ చేయూత.**




**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 17**

భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలోని శ్రీ దేవబక్తుని కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం ఐఐఐటి సాధించిన నలుగురు విద్యార్దులకు అభినందన సభనిర్వహించారు. ప్రధానోపాధ్యా యులు మహబూబ్ భాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు వేములపల్లి రవి కిరణ్ పాల్గొని,ఐఐఐటి సాధించిన విద్యార్థులైన కంచర్ల రాహుల్, గౌరిగిపూడి కీర్తన,తెనాలి స్టీవెన్ ఫాల్,జానపాటి హరిహర కుమార్ లకు ఒక్కొక్కరికి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఉపాధ్యాయులకు,విద్యార్డులకు మెమోంటో దుశ్శలువలతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉదయభాస్కరి, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి,ఎంఈఓ ఎం దేవరాజ్, పెసర్లంక,పెదలంక సర్పంచ్ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పిరికిపంద చర్యలకు భయపడవద్దు..నేనున్నాను





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ యర్రగొండపాలెం ఆగస్టు 17**

అధికార అహంతొ ,దాడులకు పాల్పడుతున్న టిడిపి వారి ఆగడాలకు, దాడులకు భయపడవద్దని,వారిది పిరికిపంద చర్య అని,నేనున్నాను అధైర్యపడవద్దని స్దానిక శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.శనివారం పుల్లలచెరువు మండలం సిద్దన్నపాలెం గ్రామంలో టిడిపి వారి దాడిలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికీత్సపొందుతున్న వారిని ఆయన పరామార్శించారు.సిద్దన్నపాలెం గ్రామంలో తెదేపా వర్గం వైసిపి వర్గానికి చెందిన బత్తుల ఆంజనేయులు,బత్తుల జ్యోతిలపై దాడిచేసి గాయ పరిచారని,ఈ దాడుల సంస్కృతి సరిఅయిన పద్దతి కాదని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి కంటే హింసకాండ,దాడులకు ప్రత్యేక రచన చేసినట్లుగా ఉందని విమర్శించారు.జగనన్న నేతృత్వంలో వైసిపి పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరిగి పరిశీలించారు.వైధ్య సిబ్బందితొ ఆయన మాట్లాడి రోగులకు అన్నిరకాల వైద్యసేవలు అందించాలని కోరారు.శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ వెంట నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

# ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలి

**ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వై రాధాకృష్ణమూర్తి**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 17**

సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖ మహానగరంలో జరుగుతున్న ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వై రాధాకృష్ణమూర్తి కోరారు. శనివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక బడా కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్ల రుణాలను మాఫీ చేశారన్నారని, దేశ సంపద కొందరు కార్పొరేట్ల చేతుల్లోనే ఉందన్నారు. కష్టజీవులు సంపదను సృష్టిస్తే, కార్పొరేట్ శక్తులు లక్షల కోట్లు కూడబెట్టుకుంటున్నాయని మండి పడ్డారు. . విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడైనా ఎన్డీఏ ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని కోరారు. 44 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి....4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిన బీజేపీ వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోట్లాదిమంది అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ స్కీం ఉద్యోగులను కట్టు బానిసలుగా మారుస్తున్నారని సంఘం పెట్టుకునే హక్కు తిరస్కరించబడిందన్నారు. సమ్మె హక్కు కాలు రాయబడిందని . దేశీ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలుగా ఆధునిక దేవాలయాలుగా కీర్తించబడుతున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ధ్వంసం చేస్తున్నారని, ప్రైవేట్ కార్పొరేట్ బడా పారిశ్రామికవేత్తలకు వీటిని అప్పగిస్తున్నారని విమర్శించారు. బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ టెలికం రైల్వే అన్నిటిలో విదేశీయ పెట్టుబడులు ఆహ్వానిస్తున్నారని ఇలాంటి తరుణంలో కార్మికులు సంఘటితరంగా పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు కాసా రాంబాబు, చిలకలూరిపేట సీపీఐ ఇన్చార్జి కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ, చిలకలూరిపేట నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షులు పేలూరి రామారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబురావు, తాపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కాసా సాంబయ్య, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అవుల పోతురాజు, చలివేంద్రం బజార్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు రామారావు, హనుమంతరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు తూబాటి సుభాని, సివిల్ సప్లయిస్ యూనియన్ నాయకులు సురభయ్యా, సిపిఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్ సింగ్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**కోమరోలుకు చెందిన మహేంద్ర గా గుర్తించిన పోలీసులు**

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 17**

గిద్దలూరు పట్టణ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై శనివారం టాటా ఏసీ ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన చోటుచేసున్న విషయం విదితమే ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ యువకుడిని 108 అంబు లెన్స్ లో గిద్ద లూరు ప్రభు త్వాసు పత్రికి తరలించారు. క్షత గాత్రుడు కొమరోలుకు చెందిన మహేంద్రగా పోలీసులు గుర్తించారు. జరిగిన ఘటనపై పోలీ సులు దర్యాప్తు చేపట్టారు.



# యువ జర్నలిస్టులు ఏపీయూడబ్ల్యూజే పోరాట చరిత్రను అధ్యాయానం చేయాలి

**ఏపీయూడబ్ల్యూజే సేవలు అభినందనీయం.. -ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**ముఖ్య అతిధులుగా హాజరైన, తహాశీల్దార్ హుస్సేన్, అర్బన్ సీఐ రమేష్ -యూనియన్ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ -ప్రజా సంఘాల నాయకులు**










**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 17**

కలం యోధులకు అండగా నిలిచి వారి సమస్యలపై పోరాటాలు చేసే ఏకైక యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని పలువురు కొనియాడారు. పల్నాడు జిల్లా ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏపీడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ముందుగా ఎన్ఆర్‌టీ సెంటర్‌లో ఏపీడబ్ల్యూజే జండాను సీపీఐ ఇన్‌చార్జి కార్యదర్శి నాగబైరు సుబ్బాయమ్మ ముఖ్య అతిధిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ యూనియన్ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్యలపై యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఉందని తెలిపారు. పాత్రికేయులకు ఏ సమస్య వచ్చిన సరే నేనున్నానంటూ మనకు హామీ ఇచ్చే ఏకైక యూనియన్ ఏపీయుడబ్ల్యూజే అని వివరించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు.

**సమాజాభివృద్ధిలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమం...**
**తహాశీల్దార్ హుస్సేన్, అర్బన్‌సీఐ రమేష్**

అనంతరం ప్రశాంతి వృద్ధుల ఆశ్రమం లో జరిగిన అన్నదాన కార్యక్రమం లో తహసీల్దార్ షేక్ హుస్సేన్.అర్బన్ సీఐ రమేష్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విలేకర్లు సమాజంలో నిర్మాణాత్మక పాత్ర పోషించాలని కోరారు. సమాజాభివృద్ధిలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమని, సమాజంలో ప్రజలను చైతన్యం చేసేది విలేకర్లు అని తెలిపారు. యూనియన్ ఆవిర్భావ దినోత్సంం సందర్బంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా పట్టణంలోని మార్కెట్ ప్రాంతం లోని గాంధీ పార్కు లో ప్రెస్ క్లబ్ సభ్యులు తో కలసి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ, పల్నాడు జిల్లా బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుంజి వీరాంజనేయులు వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ తనదైన శైలిలో పేదలకు సేవా కార్యక్రమాలను నిర్వహించడం హర్షణీయమన్నారు.

**ప్రతి జర్నలిస్టుకు యూనియన్ అండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అడపా అశోక్ కుమార్, షేక్ దరియావలి..**

ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ మెంబర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అడపా అశోక్ కుమార్, కార్యదర్శి షేక్ దరియావలి సభ్యులతో కలసి దింతెనపాడు ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు,ప్యాడ్ లు, పెన్సిల్, జామింద్రి బాక్సులు, బిస్కెట్ ప్యాకెట్స్, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టుకు అండగా నిలబడే యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని తెలిపారు. విలేకర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ఘనత యూనియన్‌కే దక్కుతుందన్నారు. ఎక్కడ ఏ విలేకరిగా సమస్య వచ్చినా యూనియన్ బాసటా నిలిచి న్యాయం జరిగే వరకు పోరాడుతుందన్నారు. యువ జర్నలిస్టులు ఏపీయూడబ్ల్యూజే పోరాట చరిత్రను అధ్యాయనం చేయాలని, సంఘ నాయకుల పోరాటాలో స్పూర్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి సాతులూరి కోటేశ్వరరావు( బెంజిమెన్), ఉపాధ్యక్షులు కొచ్చర్ల చందు, జాయింట్ సెక్రెటరీ నాదెండ్ల సుందర్ బాబు, సభ్యులు పెనుమల మనోహర్, కొనికి సాంబశివరావు, కొండపాటిరమేష్, బండారు పెద్ద వీరయ్య, పొన్నూరు శివ, షేక్ కరిముల్లా, షేక్ మహమ్మద్ రఫీ, మహమ్మద్ మాలిక్, సాధిక్, బషీర్, కరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో వరస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్










**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 17:**

రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో జరిగిన వరుస దొంగతనాల కేసులను చేదించిన బాపట్ల జిల్లా పోలీసు అధికారులు. దేవాలయాల్లో వరుస దొంగతనాలు కు పాల్పడుతున్న ముఠా అరెస్ట్. పది దేవాలయాల్లో చోరీ చేసి వెండి ఆభరణాలు దొంగిలించిన ముఠా సభ్యులు 16,99,700/- విలువ గల 6.7 కేజీల వెండి వస్తువులు, 10 మోటార్ సైకిల్లు, ఒక %ఉజూఈ% టీవీ స్వాధీనం. కేసు చేదనలో ప్రతిభ కనపరిచిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ కేసు వివరాలను మీడియాకు వెల్లడించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి. శనివారం రోజున బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి ఐపీఎస్ గారు సిసిఎస్ పోలీస్ స్టేషన్ నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి.., రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లో దేవాలయాల్లో జరిగిన దొంగతనాల్లోని ముద్దాయిల అరెస్టు వివరాలు గురించి మీడియాకు వెల్లడించారు.

**ముద్దాయిల వివరములు:** 1. కారంపూడి విజయ్ కుమార్, రామా రావు, 42 సం//, కులము పద్మసాలి, నివాసము - కాలని, తెనాలి, గుంటూరు జిల్లా (గతములో తాపీ పని చేసేవాడు)

2. తాడిపత్రి సాయి, శ్రీనివాస రావు, 20 సం//, కులము పద్మ సాలి, నివాసము- కాలని, తెనాలి, గుంటూరు జిల్లా (బంగారపు పని చేస్తున్నాడు)

3. బండికట్ల పవన్ కళ్యాణ్, శ్రీనివాస రావు, 24 సం//, కులము విశ్వ బ్రాహ్మణ, నివాసము - రాజోలు గ్రామం, చెరుకుపల్లి మండలం, బాపట్ల జిల్లా.( గతములోలో పనిచేసాడు)

**క్రైమ్ వివరములు...**

1. చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యడ్లపల్లి గ్రామం లో గల ఆంజనేయ స్వామి మరియు వినాయక గుడి లలో వెండి ఆభరణములు దొంగిలించడం జరిగింది.

2. భట్టిప్రోలు గ్రామంలో శ్మశానం సమీపంలో గల శ్రీ గుండి పార్వతి అమ్మ వారి గుడిలో దొంగతనతనములో వెండి ఆభరణములు దొంగిలించడం జరిగింది.

3.రేపల్లె మండలం పేటేరు గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిలో శతగోపం,వెండి గిన్నెలుదొంగిలించడం జరిగింది.

4.వేమూరు మండలం చావలి గ్రామంలో నాగ దేవత గుడి హుండీదొంగిలించడం జరిగింది.

5.గుంటూరు జిల్లా తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి హుండీదొంగిలించడం జరిగింది

6.గుంటూరు జిల్లా తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలో రామాలయం గుడి హుండీదొంగిలించడం జరిగింది

7.వేమూరు గ్రామం లో ఆంజనేయ స్వామి గుడి లో ఇత్తడి గిన్నెదొంగిలించడం జరిగింది.

8.గుంటూరు జిల్లా కొల్లిపర మండలం బొమ్మోడివారి పాలెం గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి లో వెండి గిన్నె,వెండి నామందొంగిలించడం జరిగింది.

9.పల్నాడు జిల్లా నరసరావు పేట లో చర్చి లో హుండీదొంగిలించడం జరిగింది

10.చెరుకుపల్లి మండలం కనగాల గ్రామం లో అమ్మ వారి గుడి లో హుండీదొంగిలించడం జరిగింది.

**నేరస్తులు నేరం చేసే విధానం**

1 కారంపూడి విజయ్ కుమార్ గుంటూరు జిల్లా తెనాలి లో ఇస్లాం పేటకు చెందిన వాడు. ఇతనికి భార్య పిల్లలు కలరు. కాగా ఇతనికి తాపీ పనికి వెళ్ళే సమయం లో సరళ అను ఆమె తో వివాహేతర సంభందం కలదు. ఇతను మందు, పేకాటలకు బానిస అయి, ఇంటి అవసరాలకు, వ్యసనాలకు డబ్బులు సరిపోక, దొంగతనాలు చేసి సులబంగా డబ్బులు సంపాదిద్దాము అనే దురుద్దేశ్యం తో అనుకుని, 1 రెండవ భార్య సరళ కు అల్లుడు అయిన 2 తాడిపత్రి సాయి మరియు అతని స్నేహితుడు 3 బండికట్ల పవన్ కళ్యాణ్ అనువారలతో పరిచయం పెంచుకుని, వారికి తన ఉద్దేశ్యం చెప్పగా, వారు కూడా వారి వ్యసనాలకు డబ్బులు అవసరం అని, అందుకు సరే అనడంతో, వారు ముగ్గురూ కలసి గ్రామాలకు దూరంగా వుండే దేవాలయాలలో దొంగతనాలు చేయడం సులభంగా




వుంటుందని, ప్రతి వూరిలో తిరుగుతూ గ్రామానికి దూరం గా వుండే దేవాలయాలను ఎంచుకుని, రాత్రి సమయాలలో ఐరన్ రాడ్, హాక్సా బ్లేడ్, కటింగ్ మిషన్, సుత్తి, శానం ల ను ఉపయోగించి గుడి తలుపులు తప్పించడం,లేదా కోయడం ద్వారా దొంగతనాలు చేసేవారు. దొంగతనాలు చేయుటకు వారి బైక్ ల పై వెళ్తే తెలుస్తుందని,దొంగతనాలకి దొంగ బైక్ లు అయితే మంచిది అని వీరు పలు చోట్ల దొంగతనాలు కూడా చేసినారు.

**దర్యాప్తు జరిగిన విధానం...**

రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో ఇటీవల దేవాలయాలలో జరుగుతున్న వరుస దొంగతనాల గురించి ప్రత్యేక దృష్టి సారించిన బాపట్ల జిల్లా తుషార్ డూడి, బాపట్ల పోలీస్ స్టేషన్ డిఎస్పి. జగదీష్ నాయక్ గారి పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్ ప్రేమయ్య, చుండూరు సర్కిల్ శ్రీనివాస రావు నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి.., నాయబ్ రసూల్ గారి సహకారంతో సాంకేతికతను జోడించుకొని, కెమెరాలు పరిశీలించడం మరియు సాంకేతికత ఆధారంగా అత్యంత చాక చక్యంగా పనిచేసి, సరైన నిఘా వ్యవస్థ సమాచారం ద్వారా, ది: 17.08.2024 వ తేదీన మద్యాహ్నం 03.00 గంటలకు చుండూరు మండలం ఆలపాడు గ్రామ వంతెన వద్ద ముద్దాయిలను మధ్యవర్తుల సమక్షంలో అరెస్టు చేయడమైనది.

# ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను అణచివేసిందే జగన్ : ప్రత్తిపాటి




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 17**

రాష్ట్రంలో సివిల్ సర్వీస్ అధికారుల పేరిట వైకాపా, జగన్ దొంగ డ్రామాలు మొదలు పెట్టారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కూటమి ప్రభుత్వంపై లేనిపోని నిందలు వేసే ప్రయత్నం చేస్తోన్న మాజీ జగన్ రెడ్డి హయాంలోనే నిజానికి అఖిల భారత సర్వీసుల అధికారులను దారుణమైన స్థితిలో అణచివేతకు గురి చేశారని మండిపడ్డా రాయన. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో తీవ్రంగా వివాదస్పదమై, ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కూటమి ప్రభుత్వం పక్కన పెట్టడంపై వైకాపా తప్పుడు ప్రచారాలు చేస్తోందని శనివారం ప్రత్తిపాటి పత్రికా ప్రకటనలో ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఇప్పుడు ఇన్ని ధర్మ పన్నాలు చెబుతున్న జగన్, వైకాపా వాళ్లు నాటి సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం విషయంలో ఏం చేశారో గుర్తులేదా? అని ప్రశ్నించారు. సీనియర్ మోస్ట్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు ఐదేళ్ల పాటు పోస్టింగ్ ఇవ్వకుండా ఎలా వేధించింది... సస్పెన్షల మీద సస్పెన్షన్ల తో ఎలా ఎలా ఇబ్బంది పెట్టింది మరిచిపోయారా అని గుర్తుచేశారు. అంతేకాక సివిల్స్ అధికారుల సర్వీస్ రిజిస్టర్లు జగన్ వద్దే పెట్టుకుని వేధించారని ఆరోపించారు. ఒక ఎంపీని లాకప్‌లో హింసించిన అధికారులపై చర్యలు తీసుకోకూడదా? అని ప్రశ్నించారు. వైకాపా హయాంలో చేసిన తప్పులపై వారే సిగ్గుతో తల దించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తప్పుచేసిన అధికారులపై చర్యలు తీసుకోవడం తమ ప్రభుత్వ నిర్ణయమనీ స్పష్టం చేశారు ప్రత్తిపాటి పుల్లారావు .

# గూడెం కొత్తవీధిలో ఘనంగా "ఏపీయూడబ్ల్యూజే "67వ వార్షికోత్సవ వేడుకలు!

### ఆర్వి నగర్,జీకే వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రొట్టెలు, పాలు పండ్లు పంపిణీ!

### విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు పంపిణీ -ముఖ్య అతిథులుగా సీఐ అప్పలనాయుడు, ఎస్సై అప్పలసూరి










**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ ఆగస్టు 17**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఏపీయూడబ్ల్యూజే 67వ వార్షికోత్సవ దినోత్సవాన్ని మండలంలోని విలేఖరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గూడెం కొత్తవీధి ఆర్వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు,రొట్టెలు,పండ్లు పంపిణీ చేశారు. రోగులకు పాలు,బ్రెడ్ పంపిణీ చేసే కార్యక్రమంలో మండల సీఐ అప్పలనాయుడు, ఎస్సై అప్పలసూరి ముఖ్య అతిథులుగా పాల్గొని బ్రెడ్డు, పాలు పంపిణీ చేశారు. అలాగే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందికి కూడా పంపిణీ చేశారు. అలాగే గూడెం కొత్తవీధి మండలంలోని కొత్త వెదురుపల్లి,కొత్తూరు గ్రామాలలో ఉన్న ఎంపీపీ పాఠశాలల్లో చదువుతున్న 100 మంది విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్నులు పంపిణీ చేశారు. ఏపీయూడబ్ల్యూజే 67వ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని పత్రిక విలేకరులు అందరూ సంయుక్తంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం జీకే వీధి మండల విలేకరుల సంఘం అధ్యక్షుడు సాయం రమణ (ప్రజా ప్రతిభ) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుర కత్తి లక్ష్మణ్ బాబు( ఈనాడు),రామ్మోహన్ (సాక్షి) సమిరెడ్డి విజయ్( వార్త), ధారబాబు (ఆంధ్ర జ్యోతి), మాదిరి చంటిబాబు (పెన్ పవర్),సాగిన లక్ష్మణ్ (ఆంధ్రప్రభ ),చిన్నారావు( జనస్వరం),లక్ష్మణ్( 24 న్యూస్), ఆవగడ్డ రాజు (ఉత్తరప్రభ), రాజ్ కుమార్( నిజం చెబుదాం), శివ(మనం),హనుమంతరావు (విశాలాంధ్ర ),తారక రాజు(ఆర్ టి ఐ న్యూస్),గిరి (ఉత్తర ప్రభ ఛానల్)విలేకరులు పాల్గొన్నారు.

## పెదవలస ప్రాథమిక ఉన్నత పాఠశాలలో "స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఎన్నికలు"





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 17**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల పరిధిలో గల పెదవలస ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్థానిక ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు కవడం శ్రీనివాస్ సమక్షంలో విద్యార్థిని, విద్యార్థుల వారి తల్లిదండ్రులు పర్యవేక్షణలో విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలలో నిర్వహించడం జరిగినది. ఈ 2024 -2025, విద్య సంవత్సరానికి గాను "పెదవలస ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్‌గా లమ్మసింగి రమేష్ ను పిల్లల తల్లిదండ్రులు సమక్షంలో ఎన్ను కోవడం జరిగింది. వైస్. చైర్ పర్సన్ గా గడుతూరి దినేశ్వరిని ఎన్ను కోవడం జరిగింది. వీరితోపాటు కో ' సభ్యులుగా 30మంది తల్లిదం డ్రులను, నియమించారు. ఎన్నికైన విద్యా కమిటీని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉపాధ్యాయుల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు, పాల్గొనడం జరిగింది.

## సపర్ల బాలురు ఆశ్రమ పాఠశాలలో విద్యా కమిటీ ఏకగ్రీవ ఎన్నికా..





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు17**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం గాలికొండ పంచాయితీ సఫర్ల గ్రామంలో గల గవర్నమెంట్ ఆశ్రమ ఉన్నత బాలురు పాఠశాలలో జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో విద్యా కమిటీ చైర్మన్గా జంప్రంగి చిట్టిబాబు, వైస్ చైర్మన్ గా పూజారి నారాయణ ను విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్గా వైస్ చైర్మన్ గా ఎన్నిక కాబడ్డ వారు మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, రక్షిత మంచినీటి సదుపాయాన్ని కల్పించాలని, విద్యార్థులకు సరిపడ్డ గదులు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గాలికొండ సర్పంచ్ కాకూరు బుజ్జిబాబు, ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న ప్రధాన సమస్యలను నూతన ప్రభుత్వమైన పరిష్కరించాలని, పాఠశాల చుట్టూ ప్రహరి గోడ నిర్మించాలని, విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని, గదులు నిర్మించి కరెంటు సమస్య లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతనంగా ఎన్నిక కాబడ్డ ఈ ప్రభుత్వమైనా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆశిస్తున్నామని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చందర్రావు,సుబ్బారావు,కృష్ణ,విద్యా కమిటీ సభ్యులు బాబురావు కాసులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కలకత్తాలో అత్యాచార ఘటనకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

### మహిళా ఉద్యోగులకు ప్రత్యేక రక్షణ చట్టం పభుత్వం తీసుకురావాలి

### -ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని కే. గీతాంజలి, వైద్య సిబ్బంది








**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 17.**

శిక్షణ వైద్యాధికారినిపై అత్యాచార ఘటనకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని కే గీతాంజలి, వైద్య సిబ్బంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త నిరసనలో భాగంగా అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ కె గీతాంజలి ఆధ్వర్యంలో శనివారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి నాలుగు రోడ్ల కూడలి మీదుగా ఇందిరా కాలనీ వరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద మనవహారంగా ఏర్పడిన సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ కలకత్తాలో శిక్షణ వైద్యాధికారినిపై అత్యాచార ఘటన చాలా బాధాకరమని, అత్యాచార ఘటనకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. మహిళా వైద్యాధికారులు, వైద్య సిబ్బందిపై మహిళా ఉద్యోగులు విధి నిర్వహణలో ఉన్నప్పుడు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, వైద్యులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకు రావాలన్నారు. రోగులకు ప్రాణాలు కాపాడే వైద్యులకు రక్షణ లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా వైద్య సిబ్బంది విధులు బహిష్కరించి హత్యకు పాల్పడ్డ నిందితుడిని కఠినంగా శిక్షించే వరకు శని ఆదివారాల్లో అత్యవసర సేవలు మాత్రమే కొనసాగుతాయని, అవుట్ పేషెంట్ విధులు బహిష్కరిస్తున్నామని వైద్యాధికారు తెలిపారు. అనంతరం భారీ ర్యాలీగా వెళ్లి పోలీస్ స్టేషన్ జంక్షన్ లో సుమారు గంటసేపు పలు నినాదాలు చేస్తూ అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, వైద్యాధికారిని కుటుంబ సభ్యులకు తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని, ఇకపై వైద్యాధికారులపై, మహిళ ఉద్యోగులపై ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సంతోష్, ధరణి, హెడ్ స్టాఫ్ నర్స్ సింహాచలం, రాంబాబు, కిలగాడ, లబ్బూరు, రుడాకోట వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది, గిరిజన సంఘం నాయకులు, ఆశా వర్కర్లు తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆక్రమణలపై ఎమ్మార్వోకి ఫిర్యాదు

**గాజువాక : పెన్ పవర్,ఆగస్ట్ 17**




జీవీఎంసీ 65 వ వార్డు,టిడ్కో నివాసాల సమీపంలో ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసి బాధ్యులపై ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని వార్డు తెదేపా నేతలు కోరారు. ఈ మేరకు వార్డు అధ్యక్షుడు రట్టి వాసు ఆధ్వర్యంలో పెదగంట్యాడ తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నా చర్యలు లేకపోవడం విచారకరం అన్నారు. దర్జాగా నిర్మాణాలు సాగిస్తున్నారని ఈ విషయంలో ఎంతటివారైనా ఉపేక్షించవద్దని కోరారు. ఇదే అంశాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో హామీ ఇచ్చారు. ఇతర ప్రాంతాల వ్యక్తులు వార్డులో పాగా వేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారని నేతలు ఆరోపించారు. కార్యక్రమంలో సిగటాపు సుజాత,సమ్మిడి ఉమ,పోతిన వెంకటేశ్వరరావు, సింగంపల్లి దేముడు, కోరుకొండ మంగ, భాస్కరరావు, గురుమూర్తి, దాట్ల శ్రీనివాసరాజు,యాదగిరి ప్రసాద్, శివంగి నాగేశ్వరరావు, చిన్నా, ఈశ్వరరావు, ప్రసాద్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న సమారాధన

**గాజువాక: పెన్ పవర్ ఆగస్ట్ 17**

జీవీఎంసీ 65 వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, సత్యనారాయణ దంపతులు ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ సంతోషి కుమారి దంపతుల నేతృత్వంలో ఆకుల అప్పల సూరిబాబు వారి ఆర్థిక సహాయంతో భారీ అన్న సమారాధన నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది పెంటకోట నాగేశ్వరరావు ఏహాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ సోమవారం శ్రవణా నక్షత్రం వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రం కావున స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు జరుగునని తెలియజేశారు. ఈ ఆగస్టు





23వ తేదీ శ్రావణమాసం శుక్రవారం ఆలయంలో లక్ష్మి దేవి సన్నిధిలో మహిళలచే కుంకుమ పూజ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించ వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, గౌరుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి,పండురి సత్యవతి, ఉషారాణి, హిమజ, భవాని, బొబ్బిలి స్వాతి, వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, సావిత్రమ్మ,నాగమణి, అరుణ, చిన్నమ్మలు, ఎం లక్ష్మి, పద్మావతి, కృష్ణవేణి, కనక, మంగ, సంతోష్, బండారు వరలక్ష్మి, కే భవాని, కొవిరి జానకి, మురళీ రెడ్డి, ఆళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైద్యురాలిపై అత్యాచారం, హత్యను నిరసిస్తూ రింతాడలో కొవ్వొత్తుల ర్యాలీ..



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 17**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళ వైద్యురాలిపై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ గ్రామ పరిధిలోని ప్రజలు భారీ ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మన్యపుత్ర సేవా సంఘం అధ్యక్షుడు సోమేశ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలు నాయకులు సంయుక్తంగా వైద్యురాలపై జరిగిన అత్యాచార సంఘటనను నిరసిస్తూ ఈ ర్యాలీ కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. వైద్యురాలిపై అత్యాచారం చేసిన బాధ్యులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు నినాదాలు చేశారు.

# "కొయ్యూరు"లో ఘనంగా "ఏపియుడబ్యూజె" ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 17:**

కొయ్యూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపియుడబ్యూజె ) 67వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రాజేంద్రపాలెం పి హెచ్ సి లో 25 మంది రోగులకు బ్రెడ్ లు,మజ్జిగ పేకెట్ల ను పి హెచ్ సి కమ్యూనిటీ హెల్త్ ఆపిసర్ ప్రశాంత్ మరియు యూనియన్ సభ్యులు, మండల విలేకరుల (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో రోగులకు వీటిని పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంఘ నాయకుడు పద్మరాజు మాట్లాడుతూ... అతి తక్కువ సంఖ్యతో యూనియన్ ఏర్పాటు చేసి నేటికీ 13 వేల సంఖ్యలో రాష్ట్రంలో ప్రధాన సంఘంగా కొనసాగటంతో పాటు జర్నలిస్ట్ ల సమస్యల సాధన కై విశేషా కృషి చేస్తుండన్నారు. ఈ కార్యక్రమం లో ఏపియుడబ్యూ జె రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పందిరి సత్యనారాయణ, జిల్లా సంఘ అధ్యక్షులు పి. పద్మరాజు, జిల్లా సభ్యులు పాలపర్తి సత్యనారాయణ, లవకుశ, సీనియర్ జర్నలిస్ట్లు, జొన్నాడ సత్యనారాయణ, పందిరి సత్యనారాయణ, జంపా సురేష్ రెడ్డి, నరకుల సత్తిబాబు, ముప్పిడి దొరబాబు,వరసూర్య, అచ్చుత్,,కనకరాజు,బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

